VISALAANDHRA VIJAYAWADA Phone No. 376

4 పేజీలు 6 నయాపైసలు రిజిష్టర్డు నెం A 193

701056

విశాలాంధ్ర

సంపుటి 6 ★ విజయవాడ గురువారం ఆషాఢం 27-1879 [జూలై 18-1957] ★ సంచిక 107

పార్లమెంటులోని కాంగ్రెసు సభ్యునిపై నేరారోపణ

నాగపూర్, జూలై 17

బాంద్రా నియోజకవర్గం నుంచి కాంగ్రెసు టిక్కెట్టుపై లోక్‌సభకు ఎన్నికైన శ్రీ బోల్కృష్ణపన్నిక్ 30 వేల రూపాయల ప్రభుత్వ ధనాన్ని అపహరించారని పోలీసులు కేసు ఆరోపించి కేసు పెట్టారు

కేరళ విద్యాసంస్కరణల బిల్లు

కొన్ని సవరణలతో ఆమోదించబడగలదని విద్యామంత్రి ఆశాభావం

తిరువనంతపురం, జూలై 18

సమంజసమైన కొన్ని సవరణలతో విద్యాసంస్కరణల బిల్లు కేరళ శాసనసభలో ఆమోదించబడగలదని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్టు విద్యామంత్రి శ్రీ ముండెస్సేరీ శాసన సభలో నేడు ప్రకటించారు.

విజయవాడ తాలూకాలో గ్రామోద్యోగుల తాత్కాలిక బర్తరఫ్

జమాబందీలకు హాజరు కాలేదనే కారణం చూపి అధికారుల నిరంకుశ ఉత్తరువులు

గ్రామోద్యోగుల ఐకమత్యాన్ని చూసి అధికారుల తటపటాయింపు

విజయవాడ, జూలై 16

జమాబందీలకు లెక్కలు తయారుచేసుకొని హాజరు కాలేదనే కారణం చూపి కృష్ణాజిల్లా విజయవాడ తాలూకాలో గ్రామోద్యోగులను తాత్కాలికంగా బర్తరఫ్ చేస్తూ అధికారులు నేడు ఉత్తర్వులు జారీచేశారు.

జమాబందీలకు హాజరుకాకపోతే గ్రామోద్యోగులను బర్తరఫ్ చేస్తామని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రకటించిన తరువాత, వెన్వెంటనే విజయవాడ తాలూకాలోనే జమాబందీల ప్రారంభం కావడంచేత రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడి పరిణామాలను జాగ్రత్తగా పరిశీలించుతూన్నట్లు తెలుస్తోంది.

విజయవాడ తాలూకాలో జమాబందీలు ఈనెల 10 వ తేదీ నుండి ప్రారంభమయ్యాయి. ఈనెల 16 వ తేదీవరకు జమాబంది కావలసిన 78 గ్రామాల తాలూకా 131 మంది గ్రామోద్యోగులకు 7 గురు మాత్రమే హాజరైనప్పటికీ ఒక్క గ్రామం సెటిల్‌మెంటుకూడ కాలేదు. హాజరైన గ్రామోద్యోగులలో ఒకరు కరణమూ, అయిదుగురు మునసబులూ, ఒకరు రెండు డ్యూటీలు నిర్వహించే హెడ్‌మన్ వున్నారు

గ్రామోద్యోగులు తమ మొదటి సంజాయిషీలో జమాబందీ లెక్కలు తయారు కాకపోవడానికి బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు రెవెన్యూబోర్డు, ప్రభుత్వము యిచ్చిన హామీలకు ఈ తాఖీదులు విరుద్ధమనీ, రాష్ట్రసంఘం ఆదేశానుసారం తాము జమాబందీలకు హాజరు కాలేదని తెలియజేశారు.

అందుపై అధికారులు ఆర్. సి బి 4467/51 నెంబరుగల బర్తరఫ్ ఉత్తర్వులను ఇప్పుడు జారీచేశారు. ప్రాథమిక సంజాయిషీలోని సమాధానం అసంతృప్తికరంగా ఉన్నదిగనుక, తాత్కాలికంగా బర్తరఫ్ చేస్తున్నామని తెలిపారు. ఈ ఉత్తరువులను రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు గ్రామాల వెంట తిరిగి నిన్నా, నేడు జారీచేశారు

గ్రామోద్యోగుల రెండో సంజాయిషీ

తాలూకా గ్రామోద్యోగులు తమ సంఘాదేశానుసారం నేటిమధ్యాహ్నం నుండి తమ రెండవ సంజాయిషీని సబ్‌కలెక్టరు కార్యాలయంలో అందజేస్తున్నారు. ఈ సంజాయిషీలో వారు యిలా తెలియజేశారు

"మాకు యిచ్చిన ఛార్జి మెమోకు ప్రాథమిక సంజాయిషీని లోగడ పంపుకొంటూ తగిన సాక్ష్యసేకరణకు, వకీలును ఏర్పాటు చేసుకొనడానికి జూలై 25 వ తేదీవరకు గడువు కోరాము. కాని కనీస వ్యవధి అయినా లేకుండారెండవదఫా సంజాయిషీవచ్చి రాలకుతగిన వ్యవధి యివ్వకుండా 24 గంటలవ్యవధిలో ప్రాసీడింగులనివ్వడం చట్టవిరుద్ధం, అన్యాయం. రాజ్యాంగ చట్టరీత్యా మా నిర్దోషిత్వాన్ని రుజువు పరచుకోడానికి 25 వ తేదీవరకు మాకు వ్యవధి అవసరమని మరొక పర్యాయంకూడా విన్నవించుకుంటున్నాము."

రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు తాత్కాలిక బర్తరఫ్ ఉత్తర్వులు అందించడమే తడవుగా గ్రామోద్యోగులు ఒక్కరు వీరుపోకుండా సబ్‌కలెక్టరు కార్యాలయానికి సంజాయిషీపత్రాలను అందజేస్తున్నారు

బర్తరఫ్ నోటీసులు జారీచేయడంతో గ్రామోద్యోగులలో కొంతవైముఖ్యతకలగం ప్రారంభమవుతుందనీ, కొందరైనా "ఈ బర్తరఫ్‌ల ఉత్తరువులకో భయపడి వెనుకంజవేస్తే, మిగిలిన వారిని లొంగదీయడం సులభమనీ ప్రభుత్వ ఉన్నతాధికారులు అంచనా వేసినట్లు భావించబడుతోంది.

కాని గ్రామోద్యోగులు చెక్కుచెదరకుండా నిలబడి తాత్కాలిక బర్తరఫ్ ఉత్తర్వులకు వెంటనే సంజాయిషీ లివ్వడమేగాక, రాజీనామా పత్రాలను తమ సంఘానికి దాఖలు చేయడంతో ప్రభుత్వాధికారుల అంచనాలు తలక్రిందులై వారు సందిగ్ధావస్థలో పడినట్లు తెలుస్తోంది.

రేపు తుదిసారిగా బర్తరఫ్ చేస్తూ ఉత్తర్వులు జారీచేయడమా మానడమా అనే తటపటాయింపులో అధికారులు పడ్డారు. తుది ఉత్తర్వులు జారీ చేయడానికి వారు రాష్ట్ర ప్రభుత్వం సలహాకోసం ఎదురు చూస్తున్నట్లు తెలుస్తోంది. "తాత్కాలిక బర్తరఫ్ ఉత్తర్వులు ఇచ్చి చూడండి, తరువాత పరిణామాలు చూడాం" అని మాత్రమే ఇంతవరకు రాష్ట్రప్రభుత్వం ఆదేశించినట్లు తెలుస్తూంది

విజయవాడ తాలూకాలో మైలవరం, వల్లూరు, కంకిపాడు ఫిర్కా

(మిగతా 4 వ పేజీలో)

కైరోకి కృష్ణమీనన్ రాక

కైరో, జూలై 17

లండన్ నుండి భారతదేశానికి తిరిగి వెళ్తూ భారతరక్షణ శాఖ మంత్రి కృష్ణమీనన్ ఈనెల 19 ఉదయం కైరో వచ్చారు. వారిక్కడ బాజర్‌లో సంభ్రమణలు జరుపుతారు.

లండన్ విమానాశ్రయంలో విలేఖరులతో గోష్ఠి

లండన్, జూలై 16

లండనులో ప్రస్తుతంజరుగుతూన్న నిరాయుధీకరణ చర్చలలో అగ్రరాజ్యాలు ఒక అంగీకారం కుదుర్చుకోగలరనే తాను విశ్వసిస్తున్నానని భారత రక్షణశాఖ మంత్రి వి. కె. కృష్ణమీనన్ నిన్న సాయంత్రం లండన్ నుండి బయలుదేరుతూ విమానాశ్రయంలో విలేఖరులతో అన్నారు ఈయన ప్రయాణంచేసే ప్రత్యేక విమానం తిన్నగా ప్రాగ్ వెళ్లి, అక్కడనుండి కైరో చేరుకుంది

నిరాయుధీకరణ విషయమై భారతదేశం ఏవైనా ప్రతిపాదనలుచేస్తుందా అని లండన్ విలేఖరులు అడిగారు అవసరమయితే వాటిని విరాసలోనే చేస్తామన్నారు.

విదేశ మారకం యిబ్బందులనుంచి గట్టెక్కటానికి రూపాయి విలువను తగ్గించాలని పెట్టుబడిదారుడు శ్రీ బి ఆర్. మెహాయ్ సూచించారు.

అణుయుద్ధానికి అమెరికాసన్నాహం?

అట్లాంటిక్ కూటమి దేశాలన్నిటికీ అణ్వస్త్రాలులభ్యమయ్యేఏర్పాట్లగురించి ఆలోచిస్తున్నట్లు డలెస్ వెల్లడి

వాషింగ్టన్, జూలై 16

యుద్ధసమయంలో, అణ్వస్త్ర నిలవల్లో నుంచి అట్లాంటిక్ కూటమి మిత్రరాజ్యాలు ఆయుధాలు తీసుకోడానికి వీలుకలిగించే ఏర్పాట్లను గురించి తమ ప్రభుత్వం ఆలోచిస్తున్నదని అమెరికా విదేశాంగశాఖ మంత్రి డలెస్ నేడు తెలిపారు ఈ ఆయుధాలను తీసుకోవడం అట్లాంటిక్ కూటమి సర్వసైన్యాధిపతి అజమాయిషీ కిందనే జరిగేలా ఏర్పాటు చేస్తామన్నారు.

అసలు ఇందుకోసం అమెరికాను అర్థించవలసిన అవసరమే లేకుండా, అట్లాంటిక్ కూటమికిందనే ఒక అణ్వస్త్రాల నిలవను ఏర్పాటుచేయడం గురించికూడా ఆలోచిస్తున్నామని ఆయన నేటి పత్రికా గోష్ఠిలో వెల్లడి చేశారు.

అయితే ఖచ్చితంగా ఏదీ చెప్పతగిన సమయం ఇంకా రాలేదన్నారు

అట్లాంటిక్ కూటమి దేశాలు తమంతట తాము అణ్వస్త్రాల ఉత్పత్తి విషయంలో అభివృద్ధినిసాధించకపోతే, అమెరికా తన అణ్వస్త్ర నిలవలు ఆ దేశాలకు లభ్యమయేందుకు తగిన కాపలాలు చేస్తానని వాగ్దానం ఇచ్చినట్లు పత్రికలలో ఒక వార్త వెలువడింది దీనినిగురించి విలేఖరులు అడిగిన ప్రశ్నలకు జవాబుగా డలెస్ పై విషయాలు వెల్లడి చేశారు

ఇది ప్రారంభమయిందనీ ఆయన వ్యాఖ్యానించారు.

సోవియట్ విద్యాధికులు రహస్యంగా అమెరికా సాహిత్యం తెప్పించుకొని చదువుతున్నారని ఆలోచించారు. వాటి ద్వారానూ, అమెరికా రేడియో ద్వారానూ వారిలో జిజ్ఞాస పెరుగుతున్నదట

"సోవియట్‌లో కొన్ని వ్యవహారాలు జరుగుతున్నాయి వాటికి అమెరికా కొంతవరకు తోడ్పడవచ్చునే నా నమ్మకం" అని డలెస్ అన్నారు.

రాష్ట్రంలో స్థానిక అభివృద్ధి పనులు

హైద్రాబాద్, జూలై 17

1957-58 లో స్థానిక అభివృద్ధి పనులకు 84 లక్షల 60 వేలరూపాయలు మంజూరు చేయబడ్డాయని ప్రణాళికా మంత్రి శ్రీ వల్లూరి బసవరాజుగారు నేడు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశారు

ఈ మొత్తం జిల్లాలవారీగా పంచిపెట్టబడిందని కూడ ఆయన చెప్పారు

కేంద్ర ప్రభుత్వం వద్ద వున్న 2 కోట్ల రూపాయలలో మనకుకూడా వాటా రావలసివుందన్నారు।

పై మొత్తంలో ఎక్కువభాగం మందినీటి బావుల త్రవ్వకానికి ఉపయోగించాలని కేంద్ర ప్రభుత్వం సలహా ఇచ్చిందని చెప్పారు. లోగడ ప్రారంభించిన పనులు పూర్తి అయ్యేవరకు, కొత్త పనులకు ఈ మొత్తాన్ని ఖర్చు చేయబోయేవారు. సమాజ వికాస కేంద్రాల కొలంపలో ఈ అభివృద్ధిపనులు ఎక్కువ అమలుజరుగుతాయని తెలియజేశారు (వి వి)

తంతి, తపాలా ఉద్యోగుల సమ్మెకుబాధ్యత ప్రభుత్వానిదే

తంతి, తపాలా ఉద్యోగుల నాయకుడు శ్రీ బి. ఎన్. ఘోష్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జూలై 16

తంతి, తపాలాశాఖ ఉద్యోగులు తమ సమ్మె నోటీసులో పేర్కొన్న ప్రధాన కోర్కెలను ప్రభుత్వం తీర్చకపోతే, వారి జీవనస్థితి గతులు ఏమాత్రం బాగుపడవని తంతి, తపాలా ఉద్యోగుల నాయకుడు శ్రీ బి ఎన్ ఘోష్ నేడిక్కడ పత్రికా విలేఖరుల గోష్ఠిలో చెప్పారు.

రెండో పే కమిషన్‌ను నియమించాలనీ, మొదటి పే కమిషన్ సిఫారసు చేసినట్లుగా కరువుభత్యం పెంచాలనీ, అలా పెంచిన కరువు భత్యాన్ని మూలవేతనంలో కలపాలనీ తంతి, తపాలా ఉద్యోగులు తమ సమ్మె నోటీసులో పేర్కొన్నారు. ప్రభుత్వం ఈ కోర్కెలను ఆగస్టు 1 వ తేదీ లోగా అంగీకరించకపోతే, ఆగస్టు 8 వ తేదీ అర్ధరాత్రినుంచి దేశవ్యాప్తంగా సమ్మె ప్రారంభిస్తామని ఆ నోటీసులో స్పష్టం చేశారు

తంతి, తపాలా ఉద్యోగులజాతీయ సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ బి ఎన్ ఘోష్ పత్రికా విలేఖరుల గోష్ఠిలో ఇంకా ఇలా తెలియజేశారు

ప్రభుత్వం ఇంతవరకు సంప్రతింపుల కోసం జాతీయ సమాఖ్య ప్రతినిధులను ఆహ్వానించలేదన్నారు. ప్రభుత్వం ఆహ్వానిస్తే, సంతోషపూర్వకంగా సంప్రతింపులలో పాల్గొనటానికి సిద్ధంగా వున్నామన్నారు.

ప్రభుత్వం నిజంగా ప్రజల శ్రేయస్సునే కోరుతున్న పక్షంలో, తంతి, తపాలా ఉద్యోగుల కోర్కెలను తక్షణం అంగీకరించి, ఉపద్రవం ఉప్పతిల్లకుండా నివారించాలన్నారు

ఉద్యోగుల కోర్కెలను తీర్చటానికి మార్గమేమిటా అని ఆలోచించటానికి బదులు ప్రభుత్వం ఉద్యోగుల కోర్కెలను మొత్తంగా తిరస్కరిస్తూండటం శోచనీయమైన విషయమన్నారు. ఉద్యోగుల కోర్కెలను అంగీకరిస్తే, రెండో పంచవర్ష ప్రణాళిక వ్యయం పెరిగిపోతుందంటూ ప్రభుత్వం చేస్తున్న వాదనలలో సత్యం లేదన్నారు. తంతి, తపాలా ఉద్యోగుల పట్ల ప్రజలలో సానుభూతి లేకుండా చేయటం కోసం ప్రభుత్వం ఆ వాదనను చేస్తున్నదని విమర్శించారు

పరిశ్రమల నిర్వహణలో కార్మికులకు కూడా భాగస్వామ్యం కల్పిస్తామంటూ ప్రభుత్వం చెప్పుతున్న మాటలకు, ఆచరణలో చేస్తున్న దీతలకు ఎంతో వ్యత్యాసం కన్పిస్తూన్నదన్నారు.

ధనవంతులనుంచి తగినంత డబ్బును తంతి, తపాలాశాఖ రాబట్టటానికి వీలున్నదనీ, అయితే ప్రభుత్వం ఆ పని చేయటంలేదని ఆయన విమర్శించారు. వ్యాపారస్థుల నుంచి, కంపెనీల నుంచి తంతి, తపాలాశాఖకు న్యాయంగా రావలసిన రాబడిరావటం లేదన్నారు.

తంతి, తపాలా ఉద్యోగులు చేయబోతున్న సమ్మెవల్ల, రవాణా సౌకర్యాలన్నీ పూర్తిగా కుంటుపడి పోతాయన్న సంగతి తమకు తెలుసుననీ, దానివల్ల ప్రజలకు చెప్పరాని యిబ్బందులు కిల్కులౌతాయని తమకు తెలిసి కూడా గత్యంతరంలేక సమ్మె చేయవలసి వస్తోందనీ ఆయన వివరించారు

మాస్కోకు బుల్గానిన్, క్రుశ్చేవ్‌ల ఆగమనం

మాస్కో, జూలై 16

బుల్గానిన్, క్రుశ్చేవ్‌లు ప్రాగ్ నుంచి నేడు విమానంలో మాస్కోకు చేరుకొన్నారు. విమానాశ్రయంలో వారికి ఆత్మీయ వియత్నాం అధ్యక్షుడు డాక్టర్ హోచిమిన్ కూడా స్వాగతం ఇచ్చారు బుల్గానిన్, క్రుశ్చేవ్‌లు విమానాశ్రయంనుంచి నేరుగా లెనిన్ స్పోర్ట్స్ స్టేడియంవద్దకు బయలుదేరారు. అక్కడ బ్రహ్మాండమైన స్వాగత సభ జరిగింది

రాష్ట్రమంతటారాజీనామాలు: జమాబందీలకు గైరుహాజరు

విజయవాడ, జూలై 16

గ్రామోద్యోగుల కోర్కెలపట్ల ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా నిన్న కృష్ణాజిల్లా నందిగామ తాలూకాలోని 100 మంది గ్రామోద్యోగులు తమ రాజీనామా పత్రాలను తమ సంఘానికి అందజేశారు.

జూలై 30 నాటికి ప్రభుత్వ వైఖరి మారనిచో తమ రాజీనామా పత్రాలను రాష్ట్రసంఘం ద్వారా ప్రభుత్వానికి అందజేయాలని నిన్న మధ్యాహ్నం సంఘంకార్యాలయంలో సమావేశమై తీర్మానించారు

నందిగామ తాలూకా జమాబందీ నేడిక్కడ ప్రారంభమైంది తాలూకాలోని గ్రామోద్యోగులందరు రాష్ట్ర సంఘాదేశానుసారం జమాబందీకి వైముఖ్యహాజరయ్యారు. సాయంత్రం 5 గంటలకు విజయవాడ సబ్‌కలెక్టరు గారి ఎదుట హాజరై తమ ఇబ్బందులను వారికి తెలియజేశారు ప్రభుత్వం యింతవరకు తమకు ఎట్టిసౌకర్యాలను చేయకపోగా నిరాదరణ వైఖరి నవలంబించిందనీ అందుచేత రాష్ట్ర సంఘాదేశానుసారం ఈ 1366 ఫసలీకి జమాబందీకి తాము హాజరు కావడం లేదనీ తెలిపారు

అందుపై సబ్‌కలెక్టరు "మీపై కఠినచర్యలు తీసుకుంటామని" చెప్పి వెళ్ళిపోయారు

గ్రామోద్యోగులందరు అధికారులు యివ్వనున్న చార్జి మెమోలకు ఎదురు చూస్తున్నారు అందుకు తగు సంజాయిషీ ఇవ్వడానికి సంసిద్ధంగా ఉన్నారు.

తణుకు తాలూకాలో 300 మంది రాజీనామా

తణుకు తాలూకాలో 300 మంది గ్రామాధికారులు, గ్రామ నౌకర్లు తమ రాజీనామా పత్రాలను కార్యదర్శి శ్రీ కపిల సూర్యనారాయణ మూర్తిగారికి అందజేశారు ఈ నెల 14 వ తేదీన తణుకులో శ్రీ ముదునూరి శేషగిరాలుగారి అధ్యక్షతన 150 మంది గ్రామోద్యోగులు సమావేశమై నెల్లూరు రాష్ట్రమహాసభ నిర్ణయాలను హృద్యాలతో ఆమోదించారు 12 మంది సభ్యులతో ఒక కార్యాచరణ సంఘాన్ని కూడా ఎన్నుకొన్నారు

చింతలపూడి తాలూకా గ్రామోద్యోగుల నిర్ణయం

పశ్చిమ గోదావరిజిల్లా చింతలపూడి తాలూకా గ్రామోద్యోగులు ఈ నెల మొదటి వారంలో శ్రీ గారపాటి సాంబశివరావుగారి అధ్యక్షతన సమావేశమై ప్రభుత్వంవారు తమ నిరాదరణ వైఖరి మార్చుకోని పక్షంలో రాష్ట్రసంఘ ఆదేశాను సారం తాలూకా వ్యాప్తంగా రాజీనామాలు యివ్వడానికి ఏకగ్రీవంగా నిర్ణయించారు.

ఈ నెల 15 వ తేదీన ప్రారంభమైన జమాబందీలకు గ్రామోద్యోగు లెవరూ హాజరుకావడంలేదు. గ్రామాలలో అంతవరకూ వసూలైన శిస్తులను తాలూకా ఆఫీసులో జమకట్టి, అప్పటి నుండి శిస్తు వసూళ్లు నిలుపుదల చేశారు

శ్రీకాకుళంజిల్లా కార్యవర్గ తీర్మానం

శ్రీకాకుళంజిల్లా గ్రామోద్యోగుల సంఘ కార్యవర్గం 14 వ తేదీన ఆమదాల వలసలో సమావేశమై రాష్ట్ర సంఘాదేశానుసారం జిల్లా లోని గ్రామాధికారులందరు 22 వ తేదీ నాటికి రాజీనామాలను జిల్లా సంఘం ద్వారా రాష్ట్ర సంఘానికి అందజేయాలని నిర్ణయించారు శ్రీ బైలి సూర్యనారాయణ గారిని జిల్లా సంఘ ఉపాధ్యక్షులుగా ఎన్నుకొన్నారు. వివిధ తాలూకాలలోను పర్యటించి రాజీనామా పత్రాలు సేకరించుటకు కార్యక్రమం చేసుకున్నారు.

రాష్ట్ర గ్రామోద్యోగుల సంఘాదేశానుసారం కాశీబుగ్గ, పలాసఫిర్కా గ్రామోద్యోగులు, నౌకర్లతో సహా తమ రాజీనామా పత్రాలను సంఘాధికారులకు దాఖలు చేశారు

శిరువెళ్లతాలూకాలో జమాబందీ బహిష్కరణ

కర్నూలుజిల్లా శిరువెళ్ళతాలూకా గ్రామోద్యోగులు ఎవ్వరూ జమాబందీకి హాజరుకాలేదని నంద్యాల సబ్‌కలెక్టరు శ్రీ యం హయత్ సాహెబ్‌గారు పత్రికా విలేఖరులకు తెలియజేశారు. గ్రామోద్యోగు లందరూ రాష్ట్ర సంఘాదేశాన్ని ఖచ్చితంగా అమలు జరుపు నిర్ణయించుకొని ఈ విధంగా చేశారు

అనంతపురం తాలూకాలో

అనంతపురం తాలూకా గ్రామోద్యోగుల సంఘం ఈనెల 12 వ తేదీన అత్యవసర సమావేశం జరిపింది. ఎనభై గ్రామాలనుండి ఉద్యోగులు హాజరైన ఈ సమావేశంలో రాష్ట్ర సంఘాదేశానుసారం జమాబందీలకు హాజరు కాకూడదని తీర్మానించారు సమావేశానికి గుట్టూరు గ్రామమునసబు శ్రీ అప్పిరెడ్డి అధ్యక్షత వహించారు. 15 వ తేదీన ప్రారంభమైన జమాబందీలకు ఎవ్వరూ హాజరు కావడంలేదు.

నెల్లూరు జిల్లాలో

నెల్లూరుజిల్లా పొదిలితాలూకాలో జమాబంది ఈనెల 8 వ తేదీన ప్రారంభమైంది 18 వ తేదీవరకు జరిగిన జమాబందీలకు ఎవ్వరూ హాజరుకాలేదు. జమాబందీ నిలిచిపోయింది.

గూడూరు తాలూకాలో జమాబంది 16 వ తేదీనుండి ప్రారంభమైంది. ఒక్క గ్రామోద్యోగికూడా హాజరుకావడంలేదు. జిల్లా కలెక్టరుగారు రహదారీ బంగాళాలోనే ఉండి అధికారులతో సంప్రతింపులు జరుపుతున్నారు

గుంటూరు తాలూకాలో

గుంటూరు తాలూకా గ్రామోద్యోగుల సంఘం ఈనెల 16 వ గుంటూరు కన్యకాపరమేశ్వరీ దేవాలయసత్రంలో శ్రీ కట్టా వెంకటనుబ్బారావుగారి అధ్యక్షతనసమావేశమై జమాబందీలకు హాజరు కాకుండా ఉండాలని నిర్ణయించారు.

జూలై 30 వ తేదీలోగా ప్రభుత్వం వారు తమ నిరాదరణ వైఖరిని మార్చుకొని తాత్కాలిక సమాధానం ఇవ్వని పక్షంలో 25 నాటికి ప్రతి గ్రామోద్యోగి రాజీనామాపత్రాన్ని తాలూకా సంఘాధ్యక్షునికి లేక కార్యదర్శికి అందజేయడానికి నిర్ణయించారు.

నర్సారావుపేట తాలూకా జమా

(మిగతా 2వ పేజీలో)

గ్రామోద్యోగుల జీతాలకు కేరళలో అదనపుమొత్తం

భూమిపంపకానికి ప్రజాసంఘాల ఏర్పాటు

తిరువనంతపురం, జూలై 16

మలబారు ప్రాంతంలోని గ్రామోద్యోగుల జీతాలను కరువుభత్యాన్ని పెంచటంకోసం కేరళశాసనసభ 8,83,000 రూపాయల అదనపు మొత్తాన్ని మంజూరుచేసింది.

మలబారు ప్రాంతంలోని గ్రామోద్యోగుల జీతాలను పెంచాలని కేరళ ప్రభుత్వం లోగడ నిర్ణయించిన సంగతి పాఠకులకు విదితమే.

కేరళ శాసన సభలో బడ్జెట్‌కు సంబంధించిన అదనపు పద్దులపై చర్చ యింకా కొనసాగుతోంది.

ప్రభుత్వపు బంజరుభూములను పేదలకు పంచిపెట్టేందుకు స్థానికంగా ప్రజాసంఘాలను నియమించాలని రాష్ట్రప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని శాసనసభలోని పలువురు ప్రతిపక్షసభ్యులు తీవ్రంగా విమర్శించారు. ఈ విమర్శలకు రెవెన్యూమంత్రి శ్రీమతి కె. ఆర్. గౌరి సమాధానమిస్తూ, భూమి పంపకాన్ని సక్రమంగా జరపాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఈ సంఘాలను నియమిస్తున్నదన్నారు పరిపాలనా వ్యవహారాలలో ప్రజలకు భాగస్వామ్యం కల్పించేందుకు కూడా నిర్ణయం తోడ్పడుగలదన్నారు ఈ సంఘాలలోఅన్ని రాజకీయ పక్షాలకు ప్రాతినిధ్యం ఒసగుతామని రెవెన్యూ మంత్రి హామీ యిచ్చారు.

కేరళ మంత్రివర్గంలో 11 మంది సభ్యులు వుండటం అవసరమని గత మూడు మాసాల అనుభవంచాటి చెబుతున్నదని ఈనెల 8 వ తేదీన రాష్ట్రశాసనసభలో ఆర్థికమంత్రి శ్రీ అచ్యుత మీనన్ చెప్పారు

"సాధారణ పరిపాలన" పద్దుక్రింద 5,08,900 రూపాయలను అదనంగా మంజూరు చేయాలన్న ప్రతిపాదనపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ ఆయన పై విధంగా చెప్పారు.

అంతకుముందు జరిగిన చర్చలో పాల్గొన్న ప్రతిపక్ష సభ్యులంతా, ప్రభుత్వం పాడుపు ఉద్యమాన్ని ప్రారంభించాలని కోరారు కేరళ వంటి చిన్న రాష్ట్రంలో రెవెన్యూబోర్డు వుండవలసిన అవసరం నిజంగా వుందా అని ప్రసో. పార్టీ సభ్యుడు శ్రీ నారాయణకురూప్ ప్రశ్నించారు.

మద్యనిషేధం

మద్యనిషేధశాఖ పద్దుపై జరిగిన చర్చకు రెవెన్యూ మంత్రి శ్రీమతి కె. ఆర్ గౌరి సమాధానమిస్తూ, రాష్ట్రంలో మద్యనిషేధాన్ని విస్తరింపజేయాలన్న విషయంపై ప్రభుత్వం ఇంతవరకు ఎలాంటి నిర్ణయం చేయలేదన్నారు. ఆ నిర్ణయం జరిగేలోగా, ప్రస్తుతం మద్యనిషేధం అమలులోన్న ప్రాంతాలలో మద్యనిషేధచట్టాన్ని గట్టిగా అమలు జరుపుతామన్నారు.

కేరళ ముఖ్యమంత్రికి కొంచెం స్వస్థత చేయటంవల్ల ఈనెల 8 వ తేదీన శాసనసభకు హాజరుకాలేదు

రష్యావ్యవహారాల్లో జోక్యానికి డలెస్ ఉబలాటం

వాషింగ్టన్, జూలై 16

డలెస్ ఈనెల 8 వ తేదీన ఒక పత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తూ సోవియట్‌లోని పరిస్థితులను గురించీ, అక్కడి నాయకత్వంలో ఇటీవల జరిగిన మార్పులను గురించీ వ్యాఖ్యానాలు సాగించారు.

సోవియట్‌లో స్వాతంత్ర్యం లేక ప్రజలు అలమటిస్తున్నారనీ, ఈ స్వాతంత్ర్యంకోసం ప్రజలు నానాటికీ తీవ్రస్థాయిలో, తిరుగులేని విధంగా డిమాండు చేయడం ఆరంభించారనీ, ఈ విషమపరిస్థితిని ఎలా ఎదుర్కోవాలనే సమస్యపై వచ్చిన తీవ్రభేదాభిప్రాయాల పర్యవసానమే నాయకత్వంలో మొన్న వచ్చిన మార్పులనీ ఆయన అన్నారు.

నికిటా క్రుశ్చేవ్‌కి కూడా ఒక ముఖా ఉందని అన్నారు. దానికి 'ఆధునికవాదుల'నీ, మాలటావ్ 'మూలసిద్ధాంత వాదుల'నీ, జుకోవ్ 'స్టాలినిస్టుల'నీ పేరులు పెట్టారు.

తన అభిమానులు ఎక్కువగాఉన్న కేంద్ర కమిటీని చాల చాకచక్యంతో సమావేశ పరచడంవల్ల క్రుశ్చేవ్ నెగ్గాడన్నారు

సోవియటులో "దుర్వార్యమైన ఒక ధోరణి" బయలుదేరిందనేది ఇటీవలి ఘటనల్లో వ్యక్తమవనీ, ఈధోరణిని ప్రోత్సహించడంలో అమెరికా కూడా కొంత తోడ్పడిందనీ, 1955 లో జెనీవాలో జరిగిన నాలుగు అగ్రరాజ్యాధిపతుల సమావేశంలో

(మిగతా 4 వ పేజీలో)

హేవిళంబి నామ సంవత్సర
ఆంధ్రమాన ఆషాఢ బహుళ
పక్షి, ప. 2-11
ఉ. భా. రా. 7-46

విశాలాంధ్ర

27 ఆషాఢం 1879
గురువారం 18-7-57

తంతి తపాలా ఉద్యోగుల సమ్మె

తంతి తపాలా ఉద్యోగుల జాతీయ సమాఖ్య ఇటీవల ఢిల్లీలో సమావేశమై, తమ న్యాయమైన కోర్కెలను ఆగస్టు 1 వ తేదీలోగా ప్రభుత్వం తీర్చని పక్షంలో ఆగస్టు 8 వ తేదీ అర్ధరాత్రినుండి తంతి తపాలా ఉద్యోగులు దేశమంతటా సమ్మె చేయాలని నిశ్చయించింది. ఆ నిర్ణయం మేరకు జాతీయ సమాఖ్య ప్రభుత్వానికి నోటీసునుకూడా జారీచేసింది

రెండవ పేకమిషన్‌ను నియమించాలని, మొదటి పేకమిషన్ సూచనల ననుసరించి అధికధరల అలవెన్సును పెంచి, జీతంలో కలిపివేయాలని వీరు ప్రధానంగా కోరుతున్నారు. ఇవిగాక, వివిధ కేంద్ర ప్రభుత్వ శాఖలలోని ఉద్యోగులకు పనిగంటలు, సెలవులు మొదలైన సౌకర్యాలలో గల వ్యత్యాసాలను తొలగించాలని కూడా వీరు కోరుతున్నారు. తమ న్యాయమైన కోర్కెలను తీర్చవలసిందిగా ఎంతో కాలంగా ఆందోళన చేస్తున్నప్పటికి ప్రభుత్వం ఎట్టి చర్య తీసుకోనందుకు విసిగి, 2½ లక్షల తంతి తపాలా ఉద్యోగులకు ప్రాతినిధ్యం వహిస్తున్న జాతీయ సమాఖ్య ఈ నిర్ణయానికి వచ్చింది.

ఏ మాత్రం సానుభూతితో పరిశీలించినప్పటికి వీరికోర్కెలు న్యాయసమ్మతమైనవని బోధపడగలదు మొదటి పేకమిషన్ సూచనలు అసంతృప్తికరంగా ఉన్నందున, మరొక పేకమిషనును నియమించాలని తంతి తపాలా ఉద్యోగులు మాత్రమే కాక, కేంద్రప్రభుత్వోద్యోగులందరూ ఆందోళనచేస్తున్నారు. కేంద్ర సెక్రటేరియట్ ఉద్యోగులుకూడా ఈ కోర్కెను లేవనెత్తుచున్నారు. రెండవపేకమిషన్‌ను నియమించే విషయమై కేంద్ర కార్మిక మంత్రి శ్రీ నందా, వివిధ రాష్ట్ర ప్రభుత్వాల అభిప్రాయాలను తెలుసుకుంటున్నట్లు కూడా ఇటీవల వార్తలు వచ్చాయి.

అధికధరల అలవెన్సును పెంచాలని, దానిని జీతంలో కలిపివేయాలనే కోర్కె కూడ సమంజసమైనది. రెండవ ప్రపంచ యుద్ధకాలంలో ధరలు విపరీతంగా పెరిగినసందర్భంలో, జీతానికితోడు అధికధరల అలవెన్సు యిచ్చేపద్ధతిని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ పద్ధతి గత పది సంవత్సరాలకుపైగా కొనసాగుతూనే ఉంది. యుద్ధానంతరం ప్రభుత్వం, ప్రజలు, ఆశించినట్లు వస్తువుల ధరలు తగ్గలేదు. గత పదేళ్ళలోనూ జీవితావసరవస్తువుల ధరలు రెట్టింపుకు పెరిగాయి యింకా పెరుగుతూనే ఉన్నవి. పంచవర్ష ప్రణాళికలో ప్రాజెక్టులకు, భారీ పరిశ్రమలనిర్మాణానికి ప్రభుత్వం పూనుకున్నందున, ద్రవ్యోల్బణం పెరుగుతున్నందువలన, సహజంగానే ధరలు హెచ్చు స్థాయిలో వుండే సూచనలే కన్పించుతున్నాయి. దీనికితోడు ధరలను అదుపులో పెట్టేందుకు ప్రభుత్వం సమర్థవంతమైన చర్యలు తీసుకోక, గుత్త పెట్టుబడిదారులకు 'స్వేచ్ఛ' ఇచ్చిన ఫలితంగా, ధరలు మరింత పెరుగుతున్నాయి. ఇట్టిపరిస్థితులలో, జీవనవ్యయ సూచి ననుసరించి అధికధరల అలవెన్సును పెంచి దానిని జీతంలో కలిపివేయాలనే కోర్కె సమంజసమైన దనడంలో సందేహంలేదు.

తంతి, తపాలా ఉద్యోగులు దేశమంతటా సమ్మెకు దిగినపుడు పౌరజీవితంలో కలిగే ఇబ్బందులన్నీ జాతీయసమాఖ్య నాయకులు పూర్తిగా గుర్తించే ఉన్నారు. అయినప్పటికి వేరు గత్యంతరం లేక వారు సమ్మె నోటీసును ఇచ్చారు. తంతి, తపాలా ఉద్యోగుల జాతీయ సమాఖ్య కార్యదర్శి శ్రీ బి. యన్. ఘోష్ ఢిల్లీలో ఒక పత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగించటం తమ ఉద్దేశంకాదని, తమ ప్రధానమైన కోర్కెలను ప్రభుత్వం అంగీకరించినపక్షంలో, ప్రభుత్వంతో సంప్రతింపులు జరపటానికి తాము సిద్ధంగా వున్నామని తెలియజేశారు.

కనుక కేంద్ర ప్రభుత్వం తంతి తపాలా ఉద్యోగుల న్యాయమైన కోర్కెలను సానుభూతితో పరిశీలించవలసివుంది త్రైపాక్షిక సమావేశంలో అందరూ అంగీకరించిననూత్రాలను ప్రభుత్వమే ముందుగా పాటించినచో రెండవ పేకమిషన్ నియమించడానికి ఎలాంటి అభ్యంతరం వుండకూడదు అలా చేసినపుడు తక్షణ సమ్మె ప్రమాదం తొలగుతుంది, ప్రజలు యిబ్బంది పడవలసిన అవసరముండదు. తంతి తపాలా ఉద్యోగుల కోర్కెలను పేకమిషన్ సాకల్యంగా పరిశీలించి, సామరస్య పూర్వకంగా పరిష్కరించేందుకు అవకాశ మేర్పడుతుంది

నేపాల్ మంత్రివర్గ నిర్మాణ సన్నాహాలు

కాఠ్మండు, జూలై 16

నేపాల్లో కొత్తమంత్రివర్గ నిర్మాణానికి రాజుచే నియుక్తులయిన డాక్టర్ కె వి సింగ్ నేడు ఆ విషయమై తక్కిన రాజకీయ పార్టీలతో సంప్రతింపులు ప్రారంభించారు

పూర్తిగా తమ యూనైటెడ్ డెమొక్రాటిక్ పార్టీ' మంత్రివర్గాన్ని ఏర్పరచాలని అనుకున్నప్పటికీ, రాజుగారి అభిప్రాయాలను గౌరవించాలనే ఉద్దేశంతో ఇతర పార్టీలతో సంప్రతింపులు జరుపుతున్నామని సింగ్ తెలిపారు. తన ప్రయత్నాలు ఎంతవరకు ఫలించేదీ రేపాయన మహేంద్ర రాజుకు తెలియజేస్తారట

వెనుకటి మంత్రివర్గంలోని స్వతంత్రుల పన్నాగాలు

మాజీ ప్రధాని వెల్లడి

కాఠ్మండు జూలై 16

నేపాల్లో జనరల్ ఎన్నికలు జరపాలని తాను అనుకున్నప్పటికీ, తమ మంత్రివర్గంలోని స్వతంత్రులు ఆ ప్రయత్నాలను భగ్నం చేశారని క్రితం ఆదివారం ప్రధానిపదవికి రాజీనామా ఇచ్చిన టనకా ప్రసాద్ ఆచార్య నేడు వెల్లడి చేశారు అంతేకాకుండా ఆ స్వతంత్రులు మంత్రివర్గంపై రాజుకు అపోహలుకూడా కలిగించారని ఆయన తెలిపారు

రాజు ప్రకటనలో ఎన్నికల ప్రస్తక్తి లేదు

కొత్త మంత్రివర్గ నిర్మాణానికి డాక్టరు కె వి సింగ్‌ని నియోగిస్తూ మహేంద్ర రాజు మొన్న చేసిన ప్రకటనలో ఇప్పటుగాని, త్వరలోగాని ఎన్నికలు జరిపించే మాటే లేదని విమర్శిస్తూ నేపాల్ కాంగ్రెస్ అధ్యక్షుడు బి. పి. కోయిరాలా ఒక ప్రకటన చేశారు 'దేశంలో నియంతృత్వం అమలు జరుగబోతున్నదనేందుకు ప్రజాతంత్ర వాదులందరికీ ఇదొక ప్రమాదఘంటిక" అని ఆయన హెచ్చరించారు.

కోర్టులలో పేదల తరఫున ఉచితంగా వాదించే ఏర్పాటు

కేరళ ప్రభుత్వం తలపెట్టిన పథకం

తిరువనంతపురం, జూలై 16

నెలకు 100 రూపాయల లోపు రాబడి వస్తున్నవారు ఎవరైనా క్రిమినల్ కేసులలో ఇరుక్కుంటే, అలాంటి వారందరితరఫున కోర్టులలో ఉచితంగా వాదించే ఏర్పాట్లు చేయటానికి కేరళ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయాన్ని నెలరోజులలోపల అమలు జరుపుతారు

భారతదేశంలో పేదలకు ఇలాంటి అవకాశాన్ని కలుగజేస్తున్న తొలి రాష్ట్రం కేరళరాష్ట్రమే అవుతుంది.

ఇందుకు సంబంధించిన నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వం ఇంతకుముందే రూపొందించిందని న్యాయ శాఖ మంత్రి శ్రీ వి. ఆర్. కృష్ణయ్యర్ నిన్న ఇక్కడ ప్రకటించారు. హైకోర్టు ఆమోదంతో వీటి నిబంధనలను రూపొందించామని ఆయన వివరించారు.

హరిజనులందరికీ, వారి రాబడితో నిమిత్తం లేకుండా, ఈ సౌకర్యం కలుగజేయాలనికూడా కేరళ ప్రభుత్వం నిర్ణయం చేసింది

కేరళ పరిశ్రమల మంత్రితో జపాను పారిశ్రామికుల భేటీ

తిరువనంతపురం, జూలై 16

జపానులోని ప్రముఖ పారిశ్రామిక సంస్థకు చెందిన ఇద్దరు ప్రతినిధులు నేడిక్కడ కేరళ పరిశ్రమల మంత్రి శ్రీ కె. పి. గోపాలన్‌ను కలుసుకొని, చర్చలు జరిపారు. కేబుల్స్ (తీగలను) తయారుచేసే ఫ్యాక్టరీని కేరళలో నెలకొల్పాలని ఆ జపాను పారిశ్రామిక సంస్థవారు అనుకొంటున్నారు.

ఆ ఫ్యాక్టరీనిర్మాణానికి అవసరమైన యంత్రాలను దిగుమతి చేయటానికి లైసెన్సును ఇంతకుముందే కేంద్ర ప్రభుత్వంనుంచి ఆ పారిశ్రామికసంస్థ వారు సంపాదించినట్లు తెలుస్తోంది.

ఆ ఫ్యాక్టరీ నిర్మాణానికి 40 లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టటానికి ఆ సంస్థ సిద్ధంగావున్నదని కూడా తెలుస్తోంది

కేరళ కాంగ్రెసు అధ్యక్షుని రాజీనామా

కోజికోడ్, జూలై 17

కేరళ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ కె. మాధవమీనన్ తన పదవికి నేడు రాజీనామా యిచ్చారు

ఆయన స్థానంలో నూతన అధ్యక్షుని ఎన్నుకొనేందుకు కేరళప్రదేశ్ కాంగ్రెసు సంఘ ప్రత్యేక సమావేశాన్ని జూలై 28 వ తేదీన ఎర్నాకుళంలో ఏర్పాటుచేశారు.

ఫ్రెంచి విమాన అధికారుల ప్రవర్తన

లోక్‌సభలో ప్రశ్నలు

న్యూఢిల్లీ, జూలై 16

లండన్‌కాళ్ళే ఫ్రెంచి విమానం ఎక్కబోతున్న ఐదుగురు భారతీయులను మే 25 వ తేదీన, విమాన అధికారులు దించివేసిన ఉదంతాన్ని గురించి ఇప్పుడు ప్రభుత్వం విచారణ జరుపుతోందని, విచారణ పూర్తి అయిన తర్వాత, సభలో ప్రకటన చేస్తామని, కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడు లోక్‌సభలో చెప్పారు.

ఒక మహిళ, ఆమె పిల్లలు విమానం ఎక్కబోతుండగా, పిల్లల దుస్తులు శుభ్రంగా లేవనిచెప్పి, అధికారులు వారిని దించివేశారు. వారు ఆ తర్వాత వేరే విమానంలో వెళ్ళిపోయారు. ఈ సమస్యపై నేడు అనేక ప్రశ్నలు సభలోరాగా, స్పీకరు జోక్యం చేసుకుని, మంత్రి ఒక ప్రకటన చేయవచ్చునని సూచించారు. ఆ సూచనకు శ్రీ శాస్త్రి అంగీకరించారు.

లేదని విమర్శిస్తూ నేపాల్ కాంగ్రెస్ అధ్యక్షుడు బి. పి. కోయిరాలా ఒక ప్రకటన చేశారు 'దేశంలో నియంతృత్వం అమలు జరుగబోతున్నదనేందుకు ప్రజాతంత్రవాదులందరికీ ఇదొక ప్రమాదఘంటిక" అని ఆయన హెచ్చరించారు.

ఆంధ్ర అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు

హైద్రాబాద్, జూలై 16

పంచాయితీ ఎక్జిక్యూటివ్ ఆఫీసర్లను పబ్లిక్ సర్వీస్ కమీషన్ కాకుండా స్థానిక సంస్థల ఇన్‌స్పెక్టర్ జనరల్ నియమిస్తాడని, వారికే దోబ్రెయినింగు అవసరం కాబట్టి ఆయనే నియమిస్తాడని, అలాగే ప్లానింగ్ డిపార్టుమెంటులో కూడా కమీషన్ కాకుండా మరొక కమిటీ ఉద్యోగాలకు అభ్యర్థులను నిర్ణయిస్తుందని ముఖ్యమంత్రి ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశారు.

ప్రస్తుతం జరుగుతున్న ప్రమోషన్లన్నీ గ్రేడేషన్‌లిస్టు ఖాయమయ్యే వరకూ తాత్కాలికమేనని ముఖ్యమంత్రి కాశిరెడ్డిగారికి జవాబు చెప్పారు.

ఈ విషయమై ప్రభుత్వానికి ఫిర్యాదులు రాలేదా అని అడిగితే "మాకు రాలేదు. బహుశా కాశిరెడ్డిగారికే పంపి ఉంటారు" అని మంత్రి జవాబిచ్చారు.

తాత్కాలికంగా నియమించిన ఉద్యోగిని 4-5 సంవత్సరాల తర్వాత సర్వీసుకమీషన్ పెలెక్టుచేస్తే పెంపరరీ సర్వీసు అంతా గణనలోకి తీసుకొంటారా అని వావిలాల గోపాలకృష్ణయ్యగారు అడిగితే "కమీషన్ పెలక్టుచేస్తే అలాగే తీసుకొంటార"ని జవాబిచ్చారు.

తాసిల్దార్లు

ఆంధ్రలో తాసిల్దార్లు కాస్-గెజిటెడ్ ఉద్యోగులు, తెలంగాణాలో తాసిల్దార్లు గెజిటెడ్ ఉద్యోగులు కాబట్టి ఆంధ్రలో తాసిల్దార్లను కూడా గెజిటెడ్ ఉద్యోగులుగా పరిగణిస్తారా? అని వావిలాల గోపాలకృష్ణయ్యగారు అడుగగా "ఇంకా అనేకతరహాల ఉద్యోగులలో ఇలాంటి ఇబ్బందులున్నాయి. కాబట్టి ప్రస్తుతానికి అలాంటి ఉద్దేశమేమీ లేద"నికళా వెంకట్రావుగారు జవాబిచ్చారు.

తమ్మిలేరు ప్రాజెక్టు

పేట బాపయ్యగారడిగిన ప్రశ్నకు జవాబిస్తూ ఈ ప్రాజెక్టు రిపోర్టు పరిశీలనలో వుందని అన్నారు. ఈ సంవత్సరం బడ్జెట్‌లో దాని నిమిత్తం ఏమీ కేటాయించలేదని అన్నారు

గుంటూరు ఛానెల్ గురించి అడిగిన మరొక ప్రశ్నకు కూడా పైవిధంగానే జవాబిచ్చారు.

కార్మిక సంక్షేమ కేంద్రాలు

ఆంధ్రలో విజయవాడలో ఒకటి, తెలంగాణాలో ఏడు కార్మిక సంక్షేమ కేంద్రాలు రెండవ ప్రణాళికాలంలో ప్రారంభించదలచామని మందపాటి నాగిరెడ్డిగారి ప్రశ్నకు కార్మిక మంత్రి సంజీవయ్యగారు జవాబిచ్చారు.

విజయనగరం మునిసిపల్ హైస్కూలు ఆఫీసరు మీద ప్రస్తుతం ఎటువంటి ఫిర్యాదులు లేవని, ఇటీవల ఒక ఫిర్యాదు వచ్చిందని, ఆ విషయమై ఒక కన్నేసి చూస్తూండ మని సిందని పై అధికారికి ప్రాణాయని స్వర్ణకేయయ్యగారి ప్రశ్నకు జవాబుగా బ్రహ్మానందరెడ్డి గారన్నారు.

ప్రగడ కోటయ్యగారి ప్రశ్నకు నీటిపారుదల శాఖామంత్రి జవాబిస్తూ రాజు ఛానెల్‌కు రిపేర్లు ఈ నెలఖరులోగా పూర్తి అవుతాయని అన్నారు. (వి. వి.)

ప్రజాసాహిత్య సంఘం

హైద్రాబాద్, జూలై 16

హైద్రాబాద్‌లో సుప్రసిద్ధ ఉర్దూ, హిందీ రచయిత శ్రీ శ్రీనివాస లాహోటి ప్రజా సాహిత్య సంఘంలో సభ్యుడుగా నియమింపబడ్డారు.

కేంద్ర విద్యామంత్రిత్వశాఖ ఈ సంఘాన్ని ఏర్పాటుచేసింది గ్రామీణ గ్రంథాలయాలకు ఉచితంగా పంపిణీ చేసే నిమిత్తం సాహిత్యాన్ని ఎన్నుకోవడంలో వీరు ప్రభుత్వానికి తోడ్పడతారు. అలాగే ప్రభుత్వం బహుమతులు ఇవ్వడానికి తగిన పుస్తకాలనుకూడ వీరే ఎన్నిక చేస్తారు.

కల్లుగీత సహకార సంఘాలకు కంట్రాక్టు

హైద్రాబాద్, జూలై 16

తెలంగాణాలో ప్రతి జిల్లాలోను ఒక కల్లుగీత సహకార సంఘానికి వేలంపాట పెట్టకుండానే కల్లుగీత కంట్రాక్టు ఇవ్వాలని ఆంధ్ర ప్రభుత్వం నిశ్చయించింది. అయితే ఇది ప్రతి జిల్లాలోను ప్రయోగాత్మకచర్యగా అమలుజరుగుతుంది.

నేటి సాయంకాలం జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకోబడింది.

ప్రజారోగ్య పద్దు

ముఖ్యమంత్రిచే ఆంధ్ర శాసనసభలో ప్రతిపాదన

హైద్రాబాద్, జూలై 17

వైద్యశాఖ, ప్రజారోగ్యశాఖ, పెట్టుబడిశాఖల వ్యయంకింద 5 కోట్ల, 66 లక్షల, 74 వేల, 600 రూపాయల పద్దులను ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డిగారు నేడు శాసనసభ ఆమోదం కోసం ప్రవేశపెట్టారు.

శ్రీ సంజీవరెడ్డిగారు ఈ పద్దులను ప్రతిపాదిస్తూ ప్రస్తుతం ఇరవైవేల మందికి ఒక డాక్టరుచొప్పున వున్నారని తెలియజేశారు. సభ్యులు సూచించినట్లు ప్రతి వెయ్యిమంది ప్రజలకు ఒకరు చొప్పున డాక్టర్లను నియమించాలంటే పది సంవత్సరాల వరకు కూడ సాధ్యంకాకపోవచ్చునన్నారు.

శ్రీ మందపాటి నాగిరెడ్డిగారు చర్చసందర్భంలో ఉపన్యసిస్తూ ఎం. బి. బి. ఎస్. పరీక్షలో ఉత్తీర్ణులైనవారు గ్రామాలలో నిర్బంధంగా పనిచేసేట్లు చూడాలన్నారు పట్టణాలలో కంటె పల్లెటూళ్ళలో డాక్టర్ల అవసరం ఎక్కువగా వుందన్నారు.

ఉన్న ఆస్పత్రులలో మందులు లేవని, డాక్టర్ల కొరత కూడ ఏర్పడుతున్నదని చెప్పారు గుంటూరు ఆస్పత్రిలో డిస్టిల్డ్ వాటర్ కూడ దొరకని సందర్భాలు వున్నాయన్నారు.

"పల్నాడు తాలూకాలో నీటి వసతులు కల్పించడానికి ఒక పథకం అమలు జరుపుతున్నారు. అయితే పది అడుగులు త్రవ్వితే నీరుపడే అవకాశం వున్నా చోట్లు వదలి తక్కిన చోట్ల నూతులు త్రవ్వుతున్నారు. కొన్ని చోట్ల "వడ్డు మెత్రో" అన్నప్పటికి లెట్రిన్లు కట్టిస్తున్నారు. పట్టణాలలో అవసరమైనప్పటికి లెట్రిన్లు కట్టించడం లేదు గుంటూరులో ఇలాగే జరుగుతున్నది. గ్రామాలలో అనవసరమైన నీటి కొళాయిలు పెట్టి, పారిశుద్ధ్యానికి భంగం కలిగిస్తున్నారు ఇందువల్ల ప్రభుత్వ సొమ్ము దుబారా అవుతున్నది" అని శ్రీ నాగిరెడ్డిగారు విమర్శించారు.

శ్రీ బియ్యర్ దాస్ (కాం) ఎం.బి. బి. ఎస్. పరీక్షలో ఉత్తీర్ణులైనవారిని నిర్బంధంగా గ్రామాలకు పంపించాలి ఇది అమలు జరపడం సాధ్యంకాకపోతే ఆయుర్వేదవైద్యాన్ని అయినా ప్రోత్సహించాలి.

శ్రీ సుతి సీతాకుమారి (కాం) గ్రామాలలో ప్రసూతి గృహాలు ఎక్కువ ఏర్పాటు చేయాలి.

శ్రీ నరసింహారావు (సోష) ఆంధ్రప్రాంతంలోని ప్రభుత్వోద్యోగుల బిడ్డలకు తెలంగాణా వైద్యకళాశాలలో వసతులు కల్పించినట్లే, తెలంగాణానుండి వచ్చే ప్రభుత్వోద్యోగుల బిడ్డలకు ఆంధ్ర వైద్యకళాశాలలో వసతులు చూపెట్టాలి.

శ్రీ లక్ష్మణదాసు (కాం) ఎం. బి. బి. ఎస్. కు తక్కువ సంవత్సరాల కోర్సు ప్రవేశపెట్టాలి

శ్రీ పి. వి రాజేశ్వరరావు (కాం) సిద్దిపేటతాలూకాలో నూటికి 80మంది బోదకాలుతో బాధపడుతున్నారు ఈ వ్యాధివచ్చిన తరువాత చర్యతీసుకోవడంకంటె రాకుండా వుండేట్లు తగు ఏర్పాటు చేయాలి.

శ్రీ సూర్యనారాయణ (సోష) ప్రజారోగ్యాన్ని కాపాడటానికై ఎక్కువడబ్బు ఖర్చుపెట్టే అధికారం పంచాయితీలకు ఇవ్వాలి. ఎం బి బి ఎస్. చదివినవారిని గ్రామాలకు నిర్బంధంగా పంపించాలి ఇది వ్యక్తిస్వాతంత్ర్యానికి భంగం అంటున్నారు. ఎల్. ఎం. పి. లను తీసివేశారు. రిటైరు అయిన డాక్టర్లను గ్రామాలకు పంపి వైద్య సౌకర్యాలు కల్పించాలి

శ్రీమతి ఆముక్త కమలాదేవి హుజూర్‌నగర్‌లో 1946 లో నేఆస్పత్రి నిర్మాణానికై డబ్బుకట్టినా చేశారు కాని ఇంతవరకు అమలు జరగలేదు తెలంగాణాలో ఘోషా పద్ధతి వుంది. ఆడ డాక్టర్లను ఎక్కువ మందిని నియమించాలి ప్రతిగ్రామానికి ఇద్దరిలో ఒక మందుల పెట్టె ఇచ్చేవారు. ఆ పద్ధతిని పునరుద్ధరించాలి. కొత్త ఆస్పత్రులు నిర్మించకపోతే మానె, వున్న ఆస్పత్రులైనా సరిగా పనిచేసేట్లు చూడాలి. (వి వి)

అవామీలీగ్ ఆదర్శాలకు నాయకుల తిలోదకాలు

మౌలానా భషానీ తీవ్రవిమర్శ

ఢాకా, జూలై 16

"ప్రస్తుతం అధికార స్థానాల్లో ఉన్న అవామీలీగ్ నాయకులు పార్టీని పూర్తిగా పెడమార్గం పట్టించడంలో కృతకృత్యులయారు"ని ఖండిస్తూ మౌలానా భషానీ నేడొక ప్రకటన చేశారు.

"ఆ నాయకులు పార్టీ ఆదర్శాలను విస్మరించారు. అంతేకాదు. లోగడ ఎన్నికల సందర్భంలో పార్టీ ప్రకటించిన 21 అంశాల ప్రణాళికనుకూడా విస్మరించారు. ఆ ప్రణాళికను చూసే ప్రజలు అవామీలీగ్‌కి ఓట్లిచ్చారు"ని భషానీ విమర్శించారు.

మే మాసం ఢాకాలో జరిగిన అవామీలీగ్ కౌన్సిల్ సమావేశంలో పార్టీ పెడదారి తొక్కడం పరాకాష్టనందు కొన్నదన్నారు. సుహ్రావర్దీ మంత్రివర్గం అనుసరిస్తూన్న సామ్రాజ్యవాద అనుకూల విధానాలను ఆ సమావేశం పూర్తిగా ఎలుపరిచిన విషయం పాఠకులకు తెలిసినదే

తూర్పు పాకిస్తాన్‌లోని అవామీలీగ్ మిశ్రమమంత్రివర్గం ఆరంభంలో కొన్ని మంచి పనులు చేసిందని భషానీ తమ ప్రకటనలో అన్నారు. అయితే మరికొద్ది కాలానికే అది ప్రజల ప్రయోజనాలను నిర్లక్ష్యం చేయజారంభించిందన్నారు.

తాను ఢాకాలో ఈ నెల 25 వ తేదీన జేశంలోని ప్రజాతంత్ర సంస్థలన్నిటి సదస్సు జరుపుతున్నానని, ప్రజాతంత్ర భావాలుగల వారంతా ఈ సదస్సులో పాల్గొనాలని కోరారు. దేశంలో స్వాతంత్ర్యాన్ని, ప్రజాస్వామ్యాన్ని సాధించాలంటే ఈ సదస్సు ఒకప్రదం కావాలన్నారు

ఇప్పటికప్పుడే జేలకొలది ప్రజలు ఈ సదస్సుకు తమ పూర్తి ఆమోదాన్ని ప్రకటించారనీ, ముఖ్యంగా విద్యార్థులయిన మధ్యతరగతివారు చాల ఉత్సాహం కనబరుస్తున్నారనీ సదస్సు ఆహ్వాన సంఘ సభ్యులొకరు తెలిపారు

రాష్ట్రమంతటికి ఒకే ఎస్. ఎస్. ఎల్. సి. బోర్డు

హైద్రాబాద్, జూలై 17

తెలంగాణా, ఆంధ్ర ప్రాంతాలకు కలిపి ఒకే ఎస్ ఎస్ ఎల్ సి బోర్డును ఏర్పాటు చేశామని విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావుగారు నేడు శాసనసభలో శ్రీ కాశిరెడ్డిగారడిగినప్రశ్నకు జవాబిచ్చారు.

ఎస్. ఎస్. ఎల్ సి. పరీక్షకు తయారు నిబంధన రెండేళ్ళు మినహాయించి అధికారం జిల్లా విద్యాశాఖాధికారులకు వుండన్నారు

ప్రాథమికోపాధ్యాయుల జీతాల విషయమై లోగడ చెప్పిన సమాధానాన్నే మంత్రి పునరుద్ఘాటించారు

జీతాలు పెంచడానికి కేంద్రం ఎంత వాటా ఇస్తుందో అడిగామని, అందుకు ఇంకా జవాబు రాలేదని చెప్పారు.

ద్వితీయ ప్రణాళికాలంలో ఉపాధ్యాయుల జీతాలు పెంచాలంటే 6 కోట్ల వరకు ఖర్చవుతాయన్నారు.

భూమి తనఖా బ్యాంకులు

పార్వతీపురం, బొబ్బిలితాలూకాలలో సెటిల్‌మెంట్ పూర్తి అయిన తరువాత భూమి తనఖా బ్యాంకులు స్థాపిస్తామని సహకారమంత్రి ఒక ప్రశ్నకు సమాధాన మిచ్చారు. (వి వి)

ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం

హైద్రాబాద్, జూలై 17

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారు 32 మందితో కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు.

శ్రీ ఎ సి. సుబ్బారెడ్డి, శ్రీ మీర్ అలీఖాన్ (ఉపాధ్యక్షులు), శ్రీ నర్సోత్తమరెడ్డి (ప్రధాన కార్యదర్శి), శ్రీ పి వెంకట్రావు (విజయనగరం), శ్రీ పి వి చౌదరి (అనంతపురం), సంయుక్త కార్యదర్శులు

కార్యవర్గ సభ్యులలో శ్రీ కె. వి రంగారెడ్డి, శ్రీ కె వి నరసింగరావు, శ్రీ వేముల సూర్యమ్మ, శ్రీ కంగల కోదండరామ రెడ్డి, శ్రీ బసివిరెడ్డి, శ్రీ ప్రగడ కోటయ్య, శ్రీ కాని వెంకటరత్నం ప్రభృతులు వున్నారు (వి. వి.)

రాజీనామాలు

(1వ పేజీ తరువాయి)

బంతీ రెండవ తేదీ 16వ తేదీన మార్టూరు ఫిర్కా 10 గ్రామాలకు ఉన్నది. కాని గ్రామోద్యోగులు ఫిర్కాకు సూడా హాజరుకాలేదు.

నర్సరావుపేటతాలూకా గ్రామోద్యోగుల మహాసభ కార్యదర్శులు శ్రీ నల్లపాటి వెంకట్రామయ్యగారి అధ్యక్షతన మొన్న జరిగింది. మహాసభకు హాజరైనవారిలో 116 మంది గ్రామోద్యోగులు తమతమ పదవులకు రాజీనామాలను దాఖలుచేశారు.

వినుకొండ తాలూకాలో 40 మంది రాజీనామా

వినుకొండ తాలూకా గ్రామోద్యోగుల సంఘ సారథ్యసంఘంవారు ఇటీవల కొన్ని ఫిర్కాల్లో పర్యటించి 47 మంది గ్రామోద్యోగులు, గ్రామ నౌకర్లపద్ద రాజీనామాలు సేకరించారు.

ఆచంటఫిర్కాలో 30 మంది రాజీనామా

ప. గో. జిల్లా ఆచంట గ్రామోద్యోగుల సంఘ సర్వసభ్యసమావేశం ఇవాళ జరిగింది. శ్రీ భూపతిరాజు గోపరాజుగారధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి హాజరైన 30 మందికి గ్రామోద్యోగులు తమతమ పదవులకు రాజీనామాలు సమర్పించారు జమాబందీలకు హాజరుకారాదని ఈ సమావేశంలో తీర్మానించారు.

పాయకరావుపేట ఫిర్కా సమావేశం

విశాఖజిల్లా పాయకారావుపేట ఫిర్కా గ్రామోద్యోగులు ఇవాళ శ్రీ కాశీపట్నపు రామరాజుగారి అధ్యక్షతను సమావేశమై రాష్ట్ర మహాసభ తీర్మానాల ననుసరించి ఈ నెల 21 వ తేదీలోగా తమ తమ రాజీనామాలు అందజేయాలని తీర్మానించారు రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ బుద్ధరపు వెంకటరత్నం, తూ. గో. జిల్లా సంఘ అధ్యక్షులు శ్రీ శేషరాజు నరసింహమూర్తిగార్లు రాష్ట్ర కార్యవర్గ సమావేశం నుంచి తిరిగివస్తూ సమావేశంలో పాల్గొన్నారు. తమ సందేశాలను అందజేశారు.

తుని తాలూకాలో

తుని తాలూకా గ్రామోద్యోగుల సర్వసభ్య సమావేశం ఇవాళ శ్రీ ఫణ్యంరాజు వెంకట దేవమణిగారి అధ్యక్షతను జరిగింది. ప్రతేకాహ్వానంపై శ్రీ బుద్ధరపు వెంకటరత్నం, నరసింహమూర్తిగార్లు సమావేశంలో పాల్గొన్నారు. సంఘ నిధిని సేకరించేందుకు సభ్యులు పూనుకోవాలని కోరుతూను, రాష్ట్ర సంఘం తీర్మానాల మేరకు జమాబందీలకు హాజరుకారాదని తీర్మానించారు.

రైల్వే శాశ్వత సంప్రతింపుల సంఘ నిర్ణయాలు

న్యూఢిల్లీ, జూలై 16

రైల్వేలలోపనిచేస్తున్న ఫైర్‌మన్‌ల గ్రేడులను పునర్వ్యవస్థీకరించాలనీ, లోకో రన్నింగ్ స్టాఫ్‌లోని కొన్ని తరగతులవారికి ప్రమోషన్ అవకాశాలను ఎక్కువ చేయాలనీ రైల్వే శాశ్వత సంప్రతింపుల సంఘంవారు నిశ్చయించారు. ఈ సంఘంవారు గత రెండు రోజులుగా ఢిల్లీలో చర్చలు జరిపారు. కార్మిక ప్రతినిధులతోను, రైల్వేశాఖ ప్రతినిధులతోను యీ సంఘం ఏర్పాటు చేయబడిన సంగతి పాఠకులకు విదితమే

రైల్వే మంత్రిత్వశాఖవారు నేడిక్కడ జారీచేసిన పత్రికాప్రకటనలో యిలా పేర్కొన్నారు.

"శాశ్వతసంప్రతింపులసంఘం గత సా॥1955 నవంబరులో సమావేశమైంది అప్పటినుంచి అపరిష్కృతంగా మిగిలివున్న సమస్యలను ఈ సమావేశంలో చర్చించారు మూడు నాలుగు సమస్యలపైన మినహా మిగతా అన్ని సమస్యలపైన సమావేశంలో ఏకాభిప్రాయం కుదిరింది."

ఈ సమావేశంలో చేసిన నిర్ణయం వల్ల 30 వేల మంది లోకో రన్నింగ్ స్టాఫ్ ఉద్యోగులకు, మరొక 30 వేల మంది క్లీనర్లకు అదనపు పారితోషికాలు లభించగలవని కార్మిక ప్రతినిధి ఒకరు తెలిపారు.

వాషింగ్టన్, జూలై 16

అరబ్బు - ఇజ్రాయిల్ తగాదా విషయంలో అమెరికా న్యాయ మరేకేశ మయినా మధ్యవర్తిత్వం నెరపుతే బాగుంటుందని డల్లస్ ఈరోజు పత్రికా గోష్ఠిలో తెలిపారు అయితే ఆ ఇతర దేశాలేవో తెలుపలేదు.

రైల్వే వ్యవహారాలకు ప్రామాణిక పదాలు

ప్రాంతీయభాషల్లో రూపొందించడానికి నిర్ణయం

న్యూఢిల్లీ, జూలై 16

రైల్వేస్టేషన్‌లోని సైన్ బోర్డులలోను, నోటీసులలోనూ మామూలుగా వ్రాసే విషయాలకు ప్రాంతీయ భాషల్లో ప్రామాణిక పదాలను తయారుచేయడం పూర్తిచేయాలని నేడు అధికారికంగా రైల్వే బోర్డు ప్రకటించింది.

హిందీభాషకు సంబంధించినంత వరకూ ఇప్పటికే అన్ని పదాలూ ప్రామాణికంచేయడం పూర్తి అయింది.

తమిళం, తెలుగు, క

బజారు ధరలు

విజయవాడ, జూలై 17

(మధ్యాహ్నం గం. 1 వరకు)

జంగారు ధరలు

కేల్డిమీ పొట్లా	107	0 0
మూస	106	0 0
నవసరసు	71	0 0
కండి 100 తులములు	188	0 0
1 తులము	1	14 0

ధాన్య ధరలు

24 నెంబరు	80	0 0
కంకణన్నాలు	28	0 0
12 నెంబరు	27	4 0
అక్కర్లు	27	0 0
కనుము	27	0 0
లోకామణి	27	0 0

బియ్య ధరలు

24 నెంబరు	70	0 0
కంకణన్నాలు	65	8 0
12 నెంబరు	62	8 0
అక్కర్లు	62	0 0
కనుము	61	8 0
లోకామణి	61	8 0

అవరాల ధరలు

మినుములు 240 పౌ॥	59	12 0
కందులు	41	0 0
నల్లపెసలు (మూగాడి) 48/-	45	0 0
తచ్చపెసలు 280	45	8 0
,, (పెట్టని)	44	0 0
పెసరపప్పు (పేకవారి)	36	0 0
శనిగలు 26 కుంచాలు	20	0 0
తొలకలు 32/-	36	0 0
ఆముదాలు	51	0 0
కుంచదార (ఉయ్యూరు)	104	8 0
కొబ్బరిచూపు దబ్బా	82	4 0
కెల్లుల్లి మణుగు 5-0-0	6	8 0
వెల్లం ,, 4-4-0	5	8 0
మిర్చి ,, 13-0-0	18	8 0
నీరుల్లి ,, 8-4-0	8	12 0
ఉంగపండు ,, 8-12-0	5	0 0
నువ్వులచూపు (మణుగున్నర)	87	0 0
కేరళపెసరపప్పు 177 పౌ॥		
బద్దయ్యపేట,	60	0 0
కోదాడు	61	0 0
,, చూపు మణుగు	17	8 0
,, కేర 160 పౌ॥	17	6 0
,, కుడ్డిపిండి 160 పౌ॥	19	8 0
కొబ్బరికాయలు 1000	170	0 0
కనుపు పుట్టి 70-0-0	100	0 0
కాయ 60-0-0	70	0 0
నంచులు 100	106	8 0
డిల్లీ పార్వర్డు (జూలై)	99	0 0

రేడియో

శుక్రవారం జూలై 19

విజయవాడ

ఉదయము: 6-30 సుప్రభాతము; 6-35 ప్రసార విశేషాలు; 6-40 భక్తి రంజని; 7-0 (తె. వా); 7-15 చెంబోలు వెంకటశాస్త్రి: వీణ; 12-30 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు; 1-0 గీతమంజరి; 1-30 వాద్య సంగీతం; 2-0 క్లారినెట్: నిలయ విద్వాంసుడు; 2-10 ఉన్నత పాఠశాల విద్యార్థులకు; 2-40 క్లారినెట్: నిలయ విద్వాంసుడు; 2-50 ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు; 5-30 సంధెపొడి చినఅచ్చయ్య: నాదస్వరం; 6-0 స్థానిక ప్రకటనలు, వాతావరణం 6-5 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామ స్థుల కార్యక్రమము; 7-15 గ్రామ స్థుల కార్యక్రమము; 7-30 మంగళంపల్లి బాలమురళీకృష్ణ; 9-15 మేఘరంజని, సంగీత రూపకము; 9-30 అష్టపదులు: ఘంటసాల వెంకటేశ్వర్రావు, ఎ ఐ ఆర్ వాద్యబృందంతో సహా; 9-50 వాద్యసంగీతం; 10-0 చెంబోలు వెంకటశాస్త్రి: వీణ; 10-30 సమాప్తి.

హైద్రాబాదు

ఉదయము: 6-50 సుప్రభాత్; 7-15 చెంబోలు వెంకటశాస్త్రి వీణ, (విజయవాడనుండి రిలే); 8-30 మహమూద్ బేగ్: ఠుమ్రీ, దాద్రా; 8-45 వసంత్ గోడ్సే: భజన్; 12-30 గీతమాధురి; 1-45 సితార్; 2-0 హయోలిన్; 2-10 ఉన్నత పాఠశాల విద్యార్థులకు; 2-40 హయోలిన్; 2-50 ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు; 5-30 అమీర్ సుల్తాన్ భిర్జీ: భజన్; 5-45 హిందూస్థానీ సంగీత పాఠం; 6-5 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామ సీమ (స్త్రీలకు) గ్రామ పరిశుభ్రత:

తెగ్గిలు

చేనేత పారిశ్రామికుల మజూరీ కోత

మహాశయా!

మంగళగిరి గ్రామంలో 2 వేల మగ్గాలు వున్నవి. ఇందులో యెక్కువ మంది మాస్టరు వీరప్పుడగ్గర కూలికి నేతనేసే వారున్నారు.

ఈ చేనేత పారిశ్రామికుల మజూరీలను రెండుసంవత్సరాలక్రితం రూపాయకు రెండున్నరశేర్ల బియ్యం యిచ్చే టప్పుడు 60 నెంబరు సాదా 21 గజాల బట్టతయారుచేస్తే రు 7/- నిర్ణయించినారు. యిప్పుడు బియ్యం రూపాయకు 12 కిడ్డెలు అమ్ముచున్నవి. చేనేత పారిశ్రామికుని మజూరీమాత్రం యిప్పుడు లోగడ యిచ్చే రేటులో రూపాయి తగ్గించారు. ఇదేవిధంగా 40,20 నెంబర్లకు రూపాయివంతున తగ్గించారు. సగటున పారిశ్రామికుడు రోజుకు పన్నెండణాలు సంపాదించ గలుగుచున్నాడు. ఈకొద్ది సంపాదనతోనే కుటుంబాన్ని అర్థాకలితో నైనా పోషించుకుంటున్న చేనేత పారిశ్రామికుడు మాస్టరు వీరప్ప ఈ చర్యవల్ల మరీ కృంగిపోతున్నాడు. ప్రస్తుతం పెరిగిన జీవితావసరవస్తువుల ధరలను దృష్టిలో పెట్టుకొని మాస్టరువీరప్ప తాము తగ్గించిన కూలినైనా తిరిగి పెంచటం కనీసధర్మం.

చేనేత పారిశ్రామికులు ఈ సంఘటన నొకగుణపాఠంగా తీసుకొని, తాము సంఘటిత శక్తితో యిటువంటి అన్యాయాలను యెదుర్కొనాలని కోరుతున్నాను.

—చిమ్మన నాగభూషణం,
మంగళగిరి.

ఖమ్మం ల్యాండ్ రికార్డు ఆఫీసులో లంచగొండితనం

మహాశయా!

ఖమ్మంలోని జిల్లా ల్యాండ్ రికార్డు ఆఫీసులో గత నెల 29 వ తేదీన బూరుగుపాడు తాలూకా నెల్లిపాక గ్రామ రైతు ఒకాయన ప్రభుత్వ రుసుం దాఖలుచేసి 'నష్టా' తీసుకొనేందుకు వెళ్ళాడు. జి. డి. ఇన స్పెక్టరు ధర్మారెడ్డి, నెల్లిపాక గ్రామ 'నష్టా' లేదని బందరూపాయలిస్తే 'నష్టా'లోంచి 4-5 నెంబర్లవరకు తీసి ఇస్తానని చెప్పాడు. అచ్చటేవున్న హెడ్ క్వార్టరు ఇనస్పెక్టరు కూడా తయిన మాటలకు కంతపలికి 'నష్టా' లేదని దరఖాస్తు తీసుకోలేదు. ఆ రైతువచ్చి జిల్లా కమ్యూనిస్టుపార్టీ ఆఫీసులో ఫిర్యాదు చేయగా నేను వెళ్ళాను. ఎంతో ఘర్షణ పడింతరువాత దరఖాస్తు తీసుకొని మరద్గారు వచ్చిన తర్వాత విచారిస్తామని చెప్పాడు.

నెంబర్లు తప్పుజుండటం వల్ల అనేక తగాదాలు గ్రామంలో తలెత్తుతున్నవని అందువల్ల 'నష్టా' సవ్యంగా యదార్థ విషయాలు తెలియగల వనే అభిప్రాయంతో 150 మైళ్ళ నుండి వ్యవసాయ తరుణంలో పనులు వదిలి ఈ రైతు వచ్చాడు. అడిగినంత లంచం ఇవ్వనందుకు ఈవిధంగా రైతులను బాధిస్తున్న ఉద్యోగులపై ప్రభుత్వం చర్యతీసుకోవాలని కోరుతున్నాను.

జి. రాఘవయ్య,
ఆఫీసు కార్యదర్శి,
ఖమ్మంజిల్లా కమ్యూనిస్టుకమిటీ.

రహస్య ఫైళ్ళ పద్ధతి రద్దుచేయాలి

కడగండ్లవారం సందర్భంలో తెనాలి ఎస్. జి. వో. ల నినాదం

తెనాలి, జూలై 15

రహస్య ఫైళ్ళద్వారా ఎస్. జి. వోలపై రిమార్కులు వ్రాసే పద్ధతిని తొలగించాలని తెనాలి ఎస్. జి. వో.లు కడగండ్ల వారం సందర్భంలో కోరారు.

12 వ తేదీన 200 మంది ఎస్. జి. వో.లు జరిపిన ఉరేగింపులో పై కోర్కెలతోబాటు ఇంకా ఈ దిగువ కోర్కెలు గల నైనాకార్డులను వారు ప్రదర్శించారు: (1) కేంద్ర ప్రభుత్వోద్యోగుల వేతనాలను రాష్ట్ర ఉద్యోగులకు వర్తింప జేయాలి. (2) జీవన వ్యయాన్నిబట్టి పట్టణాల్లో అలవెన్సు యివ్వాలి. (3) సంఘ ప్రతినిధితో కలిసి కేమిషన్‌ను వేయాలి. (4) చౌకధరలకు ఆహార పదార్థాలను సరఫరా చేయాలి.

ఊరేగింపుఅనంతరం ఎస్. జి. వో. క్లబ్‌లో శ్రీ పి. వి. సుబ్బారావుగారి అధ్యక్షతను జరిగినసభలో వైకోర్కెల గురించి శ్రీ వై. కృష్ణమూర్తి, వి. అప్పారావు గార్లు ప్రసంగించారు. ఎస్. జి. వో.ల కోర్కెలను వెంటనే నెరవేర్చ వలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

ఎలమంచిలిలో

విశాఖజిల్లా ఎలమంచిలి తాలూకా అంతటా గల ఎస్.జి.వో.ల కడగండ్ల వారంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. 6 వ తేదీనుండి బ్యాడ్జీలను ధరించారు. ఆ రోజున ప్రార్థనలను జరిపారు. 7 వ తేదీన స్థానిక హైస్కూలులో సభ జరిగింది. ఉపాధ్యక్షులు శ్రీ కె. సారథినాయుడు, కార్యదర్శి వి. సి. హెచ్. రాజు మాట్లాడారు.

9 వ తేదీన ఊరేగింపు జరిగింది. 11 వ తేదీన చాలమంది ఉపవాసదీక్ష జరిపారు. 12 వ తేదీన ఎస్. ఎ. అలీమ్ అధ్యక్షతను సభ జరిగింది. రాష్ట్ర సంఘ కోర్కెలను ఆమోదిస్తూ తీర్మానించారు.

రాజమండ్రి పేపరు మిల్లు కార్మిక సమ్మె

విజయవాడ, జూలై 16

ఈ నెల 11 వ తేదీన ప్రారంభమైన రాజమండ్రి మిల్లు కార్మిక సమ్మె ప్రశాంతంగా సాగుతోంది. కార్మికులకు 1955-56 సంవత్సరానికి కరువుభత్యంతోసహా నెలజీతం బోనసు యిచ్చివేసినట్లు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు ఈ నెల 6 వ తేదీన శాసనసభలో తెలియజేశారు. ఈ విషయమై పత్రికలలో ప్రకటించారు. కాని ప్రభుత్వంనుండి బోనస్ విషయమై ఎట్టి ఉత్తరువు రాలేదు.

11 వ తేదీన సమ్మె ప్రారంభమైన తరువాత డైరెక్టరునుండి ఒక ఉత్తరం అందింది. కార్మిక సంఘం 5 వ తేదీన పంపిన టెలిగ్రాము అందినదనీ, ఈ విషయం పరిశీలనలో వున్నదనీ అందులో తెలియజేశారు.

ఆఫీసుస్టాఫ్, సూపర్ వైజరీస్టాఫ్ మినహా మిగతా పని వారందరూ సమ్మెలో పాల్గొన్నారు. మిల్లుచుట్టూ పోలీసులు బందోబస్తు ఉంది.

అంధులకు, క్షయరోగులకు రైలు ప్రయాణాలలో ఇదివరకల్పించబడిన సౌకర్యాలు కాన్సర్ రోగులకు కూడా విస్తరింపజేశారు.

చౌకడిపోలు తెరవాలి

గుంటూరుతాలూకా వ్యవసాయ కూలీసంఘం విజ్ఞప్తి

గుంటూరు, జూలై 12

చౌకడిపోలు తెరచి పేదలను ఆదుకోవాలని మొన్న ఇచ్చట సమావేశమైన గుంటూరుతాలూకా వ్యవసాయ కూలీసంఘం ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ తీర్మానించింది. సమావేశానికి శ్రీ కొప్పుల ఫిలిప్ గారధ్యక్షతవహించారు. శ్రీ తురిమెళ్ళ గోవిందయ్యగారు రాష్ట్రవ్యవసాయకూలీ సంఘ కార్యవర్గ నిర్ణయాలను సమావేశంలో వివరించారు. తర్వాత శ్రీ బెల్లంకొండ వీరయ్యగారు ప్రసంగించారు.

ప్రభుత్వం లంకలు వేలం వేయటాన్ని నిరసిస్తూ ఈ నెల నాల్గవ వారంలో మోతక్కి, మందడం గ్రామాల్లో ప్రాంతీయ లంక సాగైదేల సమావేశాలను జరుపాలని తీర్మానించారు. మూడవ వంతు లంకలను వేలంవేసే విధానాన్ని విరమించాలని ప్రభుత్వాన్ని అర్థించారు. కాడికొండ చినకాకాని గ్రామాల్లో పేదల ఇండ్ల స్థలాలను భూమిని సత్వరం కేటాయించి పట్టాలు వేయాలనీ ఇరవై స్థలాలకోసం దరఖాస్తులు పెట్టుకున్న వారికి ఇండ్లస్థలాలు కేటాయించాలనీ కౌల్దారీ చట్టాన్ని సక్రమంగా అమలు జరపాలనీ ప్రభుత్వాన్ని కోరుతూ వివిధ తీర్మానాలు చేశారు.

మంగళగిరి ట్రేడ్ యూనియన్ కార్యకర్త విజ్ఞప్తి

మంగళగిరి ఫిర్కా ట్రేడ్ యూనియన్ కార్యకర్త శ్రీ ఎ. శివరావు కృష్ణయ్యగారిలా వ్రాస్తున్నారు:

మంగళగిరి ప్రాంతంలో శీతజ్వరం తీవ్రంగా ప్రబలివుంది. ఇప్పటికే చేనేత పారిశ్రామికులు ఎక్కువగానున్నారు. ఒకవైపు శీతజ్వరాలు, మరోవైపు మజూరీలతగ్గింపు-వీటన్నిటితో చేనేత వారు చాల ఇబ్బందుల పాలవుతున్నారు. బియ్యం రూపాయికి నూడుసోలలు మాత్రమే ఇస్తున్నారు. కాన ప్రభుత్వం వెంటనే చౌకడిపోలు తెరచి చేనేత కార్మికులను ఆదుకోవాలని కోరుతున్నాను.

భాషా ప్రాతిపదికపై జనాభా లెక్కలు తయారు చేయించాలి

లేని పక్షంలో ఒరిస్సాసరిహద్దు ఆంధ్రప్రాంతాలవారికి అన్యాయం జరగటం తథ్యం

పర్లాకిమిడి, జూలై 15

ఒరిస్సాకు ఆనుకొనివున్న ఇతర రాష్ట్రాలలోని ఒరియా మెజారిటీ ప్రాంతాలను భాష, భౌగోళిక, సాంఘిక, ఆర్థిక, చారిత్రక, పరిపాలన సౌలభ్యాలను దృష్టిలో పెట్టుకొని సరిదిద్దాలనిన్నీ, సరైనవి కాక, సింగభూమి తాలూకాలను ఒరిస్సాలో కలపాలనీ కోరుతూ ఒరిస్సా ఎసెంబ్లీ ఇటీవల ఒక అనధికార తీర్మానాన్ని ఆమోదించింది. ఈ పైకారణాలన్నింటినీ దృష్టిలో పెట్టుకొని సరిహద్దు తగవులు తీర్చడం, అనగా సమస్యను మరికొంత సందరగోళ పర్చడానికి తగవులను పెంచడానికి తప్ప సమస్యను పరిష్కరించుటకు తోడ్పడదు. ఇటువంటి సమస్యలు సరిదిద్దేటప్పుడు ముఖ్యంగా భాషా, భౌగోళిక విషయాలను దృష్టిలో పెట్టుకోవాలి. ఇటువంటి సరిహద్దు తగాదాలలో పర్లాకిమిడి ఒకటి.

భౌగోళిక సామీప్యత

ప్రస్తుత పర్లాకిమిడి పోలీసు కానా ప్రాంతం (పర్లాకిమిడి నిరోకాజవర్గం) సుమారు 6 మైళ్ళు వెడల్పు గలిగి 50 మైళ్ళు పొడవుగల్గిఉంది. ఇది ఆంధ్ర ఒరిస్సా సరిహద్దులలో వుంది. దీనికి ఉత్తరం వైపు ఆనగా ఒరిస్సావైపు ఈ ఏజెన్సీ పొడుగునా ఏజన్సీ పర్వతాలు వున్నవి. ఒరిస్సా లోపలనుండి పర్లాకిమిడి రావాలంటే సుమారు 70 మైళ్ళు ఆంధ్రలోనుండి రావాలి. ఈ ప్రాంతం తూర్పు, పడమర, దక్షిణాలు ఆంధ్ర రాష్ట్రంచేత చుట్టబడివుంది. ఉత్తరాన విశాలమైన ఒరిస్సా ఏజన్సీ కొండలున్నాయి. ఈ విధంగా భౌగోళికంగా ఆంధ్రతో సంబంధం కలిగివుంది. ఈ తాలూకా వ్యాపారం సంబంధాలు కూడా ఆంధ్రతోనే ముడిపడివున్నాయి. ఈ తాలూకాలో పండిన వ్యాపార పంటలు, మిరుపలు కాయధాన్యాలు ఏజన్సీ వస్తువులు ఆంధ్రకే

శ్రీ డి. రాయపరాజు
పర్లాకిమిడి కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి

ఎగుమతి అవుతుంటాయి. పైనుండి దిగుమతులుకూడా ఎక్కువగా ఆంధ్ర నుండే వస్తూవుంటాయి.

వేల జనాభా గలిగివుంది. ఇందులో సుమారు నూటికి అరవై మంది తక్కువ లేకుండా ఆంధ్రులు వున్నారు.

యీ విధంగా ఒరిస్సా ప్రభుత్వం యీ మైన ఉదహరించిన గ్రామాలనే కాక తాలూకాలోని అన్నిగ్రామాల ఆంధ్రులసంఖ్యను తగ్గించి వారిజాతిని మార్చివేసింది. ఒక తగవుప్రాంతం గురించి తీర్పు చెప్పవలసినప్పుడు భాషాప్రాతిపదికమీదసరియైనజనాభా లెక్కలు తీయించి, దానిమీద ఆధారపడి తీర్పుచెప్పడం, న్యాయం; ప్రజాస్వామిక విధానమున్నూ, గాని పాక్షిక చాలా అన్యాయం. దీనిని కేంద్రప్రభుత్వం సమ్మటం మరీఅన్యాయం.

అంతేగాకుండా మైనారిటీ భాషవారి హక్కుల రక్షణ విషయంలో కూడా చాలా అన్యాయం జరుగుతోంది. ఒరియాగాని, ఇంగ్లీషుగాని రాకపోయినట్లయితే స్థానికపరిపాలనా సంస్థలలో (మున్సిపాలిటీ, పంచాయితీలు) ఆంధ్రులు అభ్యర్థులుగా నిలబడుటకు వీలులేదు. మున్సిపాలిటీ వార్డులు, పంచాయితీ ఏరియాలు ఏర్పరచడంలో పక్షపాతం చూపెట్టుతున్నారు. స్కూళ్ళలో తెలుగు విద్యార్థులకు తెలుగుమాటరాని ఒరియా టీచర్లను నేస్తూవున్నారు. స్వభాషలో అర్జీలు దాఖలుచేసుకొనుటకు ఆంధ్రులకు హక్కువున్నా ఒరియా ఆఫీసర్లు పుచ్చుకోరు. నాటకాలు, బుర్రకథలు చేసుకొనుటకుకూడా స్థానిక పోలీసులు చాలా ఇబ్బందులు పెడుతున్నారు. తెలుగురాని ఒరియా ఆఫీసర్లను, గుమాస్తాలను యీ తాలూకాలో నేస్తూవున్నారు. ఆంధ్రులకు ఉద్యోగాల విషయంలోకూడా చాలా అన్యాయం జరుగుతోంది. ఓటర్ల జాబితా తయారుచేసేటప్పుడు తెలుగు ఓటర్లను బుద్ధిపూర్వకంగానే తగ్గించటం, తెలుగుఓటర్లపేర్లు తప్పులు వ్రాయటం జరుగుతోంది. ఆంధ్ర ప్రభుత్వం ఒరిస్సా సరిహద్దు ఆంధ్రుల సమస్యలపట్ల శ్రద్ధవహించి వారికి తగినన్యాయం చేయాల్సి.

1955 జనాభా లెక్కల ననుసరించి తయారు జేసిన ఈ క్రింది పట్టిక పరిశీలిద్దాము:

గ్రామంపేరు	ప్రభుత్వ లెక్క జనాభా	ప్రభుత్వ లెక్క ఆంధ్రులు	ప్రభుత్వ లెక్క ఒడ్రులు	నిజమైన లెక్క జనాభా	నిజమైన లెక్క ఆంధ్రులు	నిజమైన లెక్క ఒడ్రులు
బుసికిడి	1792	40.2	59 8	1967	90.4	9.6
చత్రపురం	710	69 0	31.0	727	95.0	5.0
చిన్నకొత్తూరు	442	59.1	38.6	391	83.0	17.0
పెద్దకొత్తూరు	498	58 0	42.0	608	97.5	3.0
తాటపట్టి	1421	49.3	50.7	1626	98.0	2.0
కొరసండా+ బాస్తునా		37.5	62.5	2940	78.0	22.0
బట్టసిరిపురం	504	52 0	48 0	498	78.0	22.0
సింగుపురం	185	15.4	84 6	210	76.0	24.0
ఉప్పలాడ	1231	46.7	53.3	1428	78.0	22.0
మధుసూదనపురం	424	26.2	73 8	449	71.0	29.0
కుడ్డడ	286	45.8	54.2	286	71.0	29 0
లింగుపురం	181		84.6	497	91 0	9.0
తోటగుమ్మడ	340	29.4	50.0	396	88.0	12 0
బుగడ	287		96.6	275		60.0
చందనకొత్త	308	58.1	41.9	311	57 0	18 0
పాడ్డిణి	170	70.6	29.4	176	51.0	19.0
ధమిడిగాం	670	55 2	44.8	757	98.0	2.0
రాచనీతాపురం	901	46.7	52.2	986	78.0	22.0
కంట్రగడ	701	48 6	51.4	777	98.0	2.0
రాజపురం	608	36.1	63.9	718	68.0	37.0

ఈ పర్లాకిమిడి పోలీసు కానా ప్రాంతం సుమారు ఒక లక్షా ఇరవై దృష్టితో తయారుచేసిన లెక్కలను ప్రమాణంగా తీసుకొని తీర్పుచెప్పడం

జూలై 23 లోగా రాజీనామా పత్రాలను అందజేయండి

గ్రామోద్యోగులకు రాష్ట్ర సంఘ కార్యవర్గ ఆదేశం

ఏలమంచిలి, జూలై 16

ఆంధ్రరాష్ట్ర గ్రామోద్యోగుల సంఘ కార్యవర్గం ఈ నెల 13 వ తేదీన విశాఖజిల్లా ఎలమంచిలిలో సమావేశమై 16 వ తేదీ నుండి 23 వ తేదీలోగా రాష్ట్రంలోని గ్రామోద్యోగులందరు, మున్సబు, కరణం, హెడ్మన్, తలియార్‌లతోసహా తమ రాజీనామాపత్రాలను జిల్లా తాలూకా సంఘాలకు అందజేయవలసిందిగా ఆదేశించుతూ తీర్మానించింది.

రాష్ట్ర సంఘాధ్యక్షులు శ్రీ ఎస్. వెంకటప్పన్న పట్నాయక్ సమావేశానికి అధ్యక్షత వహించారు. రాష్ట్ర సంఘ కార్యదర్శి శ్రీ బుద్ధవరపు వెంకటరత్నం, కార్యవర్గ సభ్యులు శ్రీ కె. వీరభద్రరావు, శ్రీ తల్పగేశ్వరరావు, శ్రీ డి. నరసింహమూర్తి, శ్రీ ఎస్. సత్యనారాయణమూర్తి, శ్రీ కొండ్రాజు, శ్రీ ఇ. వెంకటరత్నం, శ్రీ డి. ఎస్. రామారావు, శ్రీ ఎమ్. తిరుపతిరావు, శ్రీ ఎస్. చంద్రశేఖరరెడ్డిగార్లు హాజరయ్యారు.

జూన్ 30 వ తేదీన నెల్లూరు మహాసభలో చేసిన తీర్మానాలను ఎట్టి సందిగ్ధం లేకుండా అమలు జరపాలని సమావేశంవారు నిర్ణయించారు. యీ తీర్మానంలో జమాబందీ కిస్తు మరియు వగయిరా పనులకు హాజరుకాకూడదని ఆదేశించారు. అయితే కరణాలపత్రాలనుధృవపరచడం విద్యా విషయాలకు సర్టిఫికెట్లు ఇవ్వడం, మళూచి మొదలగు జాబ్యాలకు, వేరాలకు చెందిన రిపోర్టులు పంపడం మొదలైన పనులను ఉపేక్షించరాదని అందులో తెలియజేశారు.

18 వ తేదీన హైద్రాబాదులో శాసనసభ్యులను కలుసుకొని గ్రామోద్యోగుల కష్టనిష్టూరాలను ప్రభుత్వానికి వచ్చచెప్పే విషయమై వారి సహకారాన్ని అర్థించుటకు సమావేశంవారు నిర్ణయించారు.

ఎక్కడికక్కడ గ్రామోద్యోగులు శాసనసభ్యులను, పార్లమెంటు సభ్యులను తదితర ప్రజాప్రతినిధులను కలుసుకొని తమ కష్టనిష్టూరాలను వారికి తెలియజేయాలని వారు సూచించారు.

విచ్ఛిన్న ప్రచారాన్ని నమ్మవద్దని రాష్ట్రకార్యదర్శి హెచ్చరిక

రాష్ట్ర సంఘ కార్యదర్శి శ్రీ బుద్ధవరపు వెంకటరత్నంగారు ఈ సందర్భంలో ఒక ప్రకటనచేస్తూ నెల్లూరు మహాసభ నిర్ణయాలను నీరసపరిచే ప్రకటనలు గాని, గ్రామోద్యోగుల సంఘాన్ని విచ్ఛిన్నపరచేప్రచారాన్ని గాని, ఎవరి ద్వారా ఎక్కడనుండి వచ్చినా నమ్మవద్దని, అట్టిప్రచారాన్ని ఎక్కడికక్కడ ఎదుర్కొని ఖండించాలని రాష్ట్రంలోని గ్రామోద్యోగులందరికి విజ్ఞప్తి చేశారు.

ఇటువంటి విచ్ఛిన్న ప్రచారాన్ని మాచి గ్రామోద్యోగు లెవరూ అధైర్యపడవలసిన అవసరం లేదనీ, గ్రామోద్యోగుల కోర్కెల న్యాయమైనవి, చట్టబద్ధమైనవి, నిజమైనవి అని తెలిపారు. వాటి వెనుక ప్రజాబలం, సంఘబలం, ఉందని స్ఫురింపజేశారు. ప్రతీ గ్రామోద్యోగి ధైర్యంతో ముందుకు సాగాలనీ, తమ తమరాజీనామా పత్రాలను గడువులోగా తాలూకా జిల్లా గ్రామోద్యోగుల సంఘాల అందజేయాలని కోరారు. రాజీనామా సమర్పణా పత్రాలను గ్రామోద్యోగులకు అందజేస్తారనీ వారు ఆ పత్రాల ప్రకారమే రాజీనామా దాఖలు చేయవలసి ఉంటుందనీ, ఇందు విషయమై ఏవైనా సందేహాలువస్తే జిల్లా, తాలూకా సంఘాల బాధ్యులు నివృత్తి చేస్తారని తెలిపారు.

రాష్ట్ర తీర్మానాలను అమలు జరపడంలో క్రమశిక్షణ, సంయమనము మాపించాలనీ, పత్తిదుల కలసగాక వ్యాపక పూర్వక మైన త్యాగం వల్లనే తమ ఉద్యమం విజయం పొందగలదని తెలిపారు.

చిన్న సహకార సంఘాలకు తోడ్పాటు

కేంద్రప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, జూలై 15

నైనా వ్యవసాయ పద్ధతులను తెలుసుకోడానికి ఆదేశం పర్యటించి వచ్చిన భారత ప్రతినిధివర్గం చేసిన సిఫారసులకు అమలు పెట్టడంలో పెద్ద సంఘాల స్థాపనతోపాటు, ఇపుడు వున్న చిన్న సహకార సంఘాలను కూడా బలపరచాలని అధికారులు నిర్ణయించారు.

ఈ ప్రతినిధివర్గానికి నాయకుడు, వ్యవసాయ ఉపమంత్రి శ్రీ కృష్ణప్పన. ఇతర సభ్యులు శ్రీ పి. ఎస్. థాపర్, డాక్టర్ ఎస్. ఆర్. సేన్, డాక్టర్ ఆర్. జె. కలంకర్, శ్రీ తిర్లోక్ సింగ్.

ద్వితీయ ప్రణాళికలో 10,400 పెద్ద పరపతి సంఘాలను స్థాపించాలని ఒక కార్యక్రమం ఉంది. ఇవి, బహుముఖంగా పనిచేసే సహకార సంఘాలాటివి.

ఇలాటి సంఘాలను, ముందు, జాతీయ విస్తరణ కేంద్రాలలోనూ, కమ్యూనిటీ ప్రాజెక్టు ప్రాంతాలలోనూ స్థాపిస్తారు.

సహకార సంస్థలకు అడ్వాన్సులు ఇచ్చేపద్ధతి సులువు చెయ్యడం విషయం ఆయా రాష్ట్రాలలో విడివిడిగా సంప్రతిస్తారు.

సభలు సమావేశాలు

గన్నవరం తాలూకా గ్రామోద్యోగుల సంఘ సర్వసభ్యసమావేశం అత్యావసరంగా ఈ నెల 20 వ తేదీన వుయ్యూరు రహదారి బంగళాలో మధ్యాహ్నం గం 12 కు జరుగుతుంది.

పాతర్లపాడు గ్రామంలో అశాంతి పరిస్థితులు:

రౌడీల దుశ్చర్యల పట్ల స్థానిక పోలీసు అధికారుల ప్రమత్తత

ఖమ్మంమెట్టు, జూలై 15

ఖమ్మంతాలూకా పాతర్లపాడు గ్రామ కమ్యూనిస్టు సభ్యుడు ఘాతంగి మైసయ్యను హత్యచేసిన నేరంలో ఆజీగ్రామానికి చెందిన సామినేని రామయ్య మరి 8 మందిని లోగడ అరెస్టు చేసి విచారించారు. వీరు ఇటీవల విడుదలై వచ్చి గ్రామంలో స్వైర విహారం చేస్తున్నారనీ, వీరివైతగు చర్యలు తీసుకోకపోతే గ్రామ జీవితం చిన్నాభిన్నమైయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయనీ జిల్లాకమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ నల్లమలగిరిప్రసాద్ జిల్లాపోలీసు సూపరింటెండెంటుకు ఒక మెమొరాండం అందజేశారు.

ఈ రౌడీల దుశ్చర్యలవల్ల గ్రామంలోని కుటుంబాలవారు వలస వెళ్ళిపోయారనీ, మరోనాలుగు కుటుంబాలవారు వలస వెళ్ళవలసిన పరిస్థితి ఏర్పడిందనీ, స్థానికపోలీసు అధికారులు ఈ విషయంలో చాల అలక్ష్యం ప్రదర్శిస్తున్నారనీ, ఇళ్ళమీదదాడులు చేసి, స్త్రీలను అవమానించుతున్న ఘటనకి ఎట్టిరక్షణలేని పరిస్థితులు ఏర్పడ్డాయనీ తెలియజేశారు. అందుచేత జిల్లాపోలీసు సూపరింటెండెంటు స్వయంగావచ్చి విచారణ జరపాలని కోరారు. ఆ గ్రామంలో శాంతి భద్రతల రక్షణకు తగు ఏర్పాట్లు చేయవలసిందని తెలియజేశారు.

గోడౌన్ కావలెను

ఒకమోదిరి పెద్దగోడౌను విజయవాడ రైల్వేగూడ్సుషెడ్‌నకు, బ్యాంకులకు సమీపములో కావలెను.

వివరాలకు:
బాక్సు నెం. 18, c/o విశాలాంధ్ర, విజయవాడకు వ్రాయండి.

రు. 30 ల బహుమతి

కూరపాటి సంగమయ్య అనే శంకరరావు, వైశ్యులు 20 సంవత్సరములుగల నా కుమార్తె మతిచాంచల్యముచే యింటినుండి సెలక్రిందట వెళ్ళిపోయాడు. చామనచాయ, 5½ అడుగుల ఎత్తు. ఈతని జాడ తెలిసినవారికి గాని, అప్పజెప్పినవారికి గాని ఖర్చులున్నూ, పై బహుమతి యివ్వగలవాడను.

— కూరపాటి లక్ష్మయ్య,
అమరావతి (పోస్టు), గుంటూరుజిల్లా.

THE BLIND MUSICIAN

BY V. KOROLENKO

The author himself writes about this book "My elude centres, as its basic psychological motif around man's instructive, organic craving for light."

Pages 228 Price: Rs. 0.87.

Postage extra

Available at:

Visalaandhra Publishing House, Vijayawada-2.

People's Book House, Hyderabad

కొద్ది ప్రతులే ఉన్నాయి!

భారత స్వాతంత్ర్య సంగ్రామ సంచిక

సందేశం

'సందేశం' భారత స్వాతంత్ర్య సంగ్రామ శత వార్షికోత్సవ సంచిక కొద్ది ప్రతులే ఉన్నాయి. ఆగస్టు 15, 16 తేదీలు అధికార దినోత్సవాలుగా ప్రకటింప బడ్డాయి. ఈలోగా మీకు కావలసిన ప్రతులు రెప్పించుకొనండి.

ఒక్కొక్క ప్రతి: వెల: 1-2-0

మేనేజరు: సందేశం,
బకింగ్‌హాంపేట, విజయవాడ.

అణ్వాస్త్ర నిషేధ ఒప్పందానికి ఏ క్షణంలోనైనా రష్యా సిద్ధం

జెకోస్లావేకియా నుంచి స్వదేశానికి బయలుదేరుతూ కృశ్చేవ్ ఉద్ఘాటన

ప్రాగ్, జూలై 16

అటం, హైడ్రోజన్ ఆయుధాలను నిషేధించాలనే ఒప్పందంపై ఈ క్షణంలో ఇక్కడే సంతకాలు చేయడానికి సోవియట్ ప్రభుత్వం సిద్ధంగా వుందని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి నికిటా కృశ్చేవ్ నేడిక్కడ విడుదలైన వీడియోలు సమావేశంలో ప్రసంగిస్తూ చెప్పారు. వారం రోజులపాటు జెకోస్లావేకియాలో పర్యటించిన బుల్గానిన్, కృశ్చేవ్‌లు నేడు విమానంమీద మాస్కోకు బయలుదేరారు.

ప్రాగ్‌నగర మధ్యంలో జరిగిన ఈ వీడియోలు సభకు వచ్చే ప్రజలతో నగరవీధుల్లో ఇతర రాకపోకలన్నీ స్తంభించిపోయాయి. ప్రజానీకం నినాదాలతో, హర్షధ్వానాలతో సోవియట్ నాయకులకు వీడ్కోలిచ్చారు.

కృశ్చేవ్ ఆ సమావేశంలో ప్రసంగిస్తూ ఇంకా ఇలా అన్నారు

ఆయుధాల తగ్గింపును సాధించడం కోసం మనం నిరంతరమూ పాటుపడుతూనే వుండాలి. ఈ ప్రాథమిక దశ ముగిసిన తర్వాత నిరాయుధీకరణపై ఒప్పందానికి రావాలి.

సోవియట్ యూనియన్ ఎల్లప్పటికీ శాంతియుత సహజీవనాన్ని సెరపుతూనే వుంటుంది.

ఈ రోజునే సోవియట్ - జెక్ కమ్యూనిస్టుపార్టీలు ఒక సంయుక్త ప్రకటనమీద సంతకాలు చేశాయి అన్ని విషయాలలోనూ ఉభయులకు ఏకీభావం కుదిరింది. సోషలిస్టేతర దేశాలలోని అభ్యుదయకర పార్టీలతో సంబంధాలు పెంపొందించుకోవాలని ఉభయులూ కృతనిశ్చయులై వున్నారు.

ఇతర సోషలిస్టు దేశాలతోలాగే యుగోస్లావియాతోకూడా సన్నిహిత సంబంధాలను కొనసాగించాలని మా అభిమతం. యుగోస్లావియాతో మా కలహం సంబంధాలను ఇంకా పెంపొందించుకోవాలనిచూస్తున్నాం.

సామ్రాజ్యవాదులు హంగరీలో మార్నెల్ ప్రజాస్వామ్యాన్ని నిర్మూలించాలని చూశారు. వారింకా కిల్లాలాలు రెచ్చగొట్టాలనే చూస్తున్నారు. కాని హంగరీ ప్రజలు మాత్రం జానోస్ కాదార్ నాయకత్వాన దృఢనిశ్చయంతో ముందుకు సాగుతున్నారు అని కృశ్చేవ్ అన్నారు.

ఈసమావేశానికి ముందు సంయుక్త ప్రకటనమీద సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి కృశ్చేవ్, జెక్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి అంటోనిన్ నొవోట్నీ సంతకాలు చేశారు.

సమావేశానంతరం బుల్గానిన్, కృశ్చేవ్‌లు అక్కడినుంచే నేరుగా విమానాశ్రయానికి బయలు దేరారు.

దక్షిణ భారతానికి రాష్ట్రపతి పయనం

న్యూఢిల్లీ, జూలై 16

ఒక నెలరోజులపాటు ఆంధ్ర, కేరళ రాష్ట్రాల్లో పర్యటించడానికి గాను రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ నేడు ఇక్కడ నుండి హైద్రాబాద్‌కు బయలుదేరి వెళ్ళారు.

ఆగస్టు 8వ తేదీవరకూ ఆయన హైద్రాబాద్‌లో రాష్ట్రపతి నిలయంలో వుంటారు. ఆ తరువాత తిరువనంతపురం బయలుదేరి స్వాతంత్ర్య దినోత్సవాలకు కేరళలో వుంటారు.

1954 నుండి రాష్ట్రపతి స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో దక్షిణ భారతంలో పర్యటిస్తున్నారు. ఇప్పటికి బెంగుళూరు, కర్నూలు, మద్రాసులలో జరిగిన ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ యేడాది తిరువనంతపురంలో వుంటారు.

ప్రభుత్వ, భారత స్వాతంత్ర్య సంగ్రామ శతవార్షికోత్సవాల సందర్భంలో ఢిల్లీలో జరిగే బహిరంగ సభలో పాల్గొనేందుకుగాను రాష్ట్రపతి తిరువనంతపురంనుండి ఢిల్లీకి ఆగస్టు 16వ తేదీకి తిరిగివస్తారు.

15 లక్షల గోవు సంచులను భారత దేశంనుంచి ఖరీదు చేయడానికి ఉత్తర వియత్నామ్ ప్రభుత్వం నిశ్చయించింది.

శ్రీ వేదాంతం లక్ష్మీనారాయణ శాస్త్రిగారి మరణం

భరతనాట్య శాస్త్రాచార్యులు

హైద్రాబాద్, జూలై 16

కూచిపూడి భరతనాట్య శాస్త్రాచార్యులు శ్రీ వేదాంతం లక్ష్మీనారాయణ శాస్త్రిగారు ఈనెల 13వ తేదీన హైదరాబాదులో మరణించారు. వీరు 1880 లో జన్మించారు. శ్రీ శాస్త్రిగారు కూచిపూడి భరతనాట్యశాస్త్రాచార్యుల్లో ఉద్దండులు.

1948వ సంవత్సరం, సెప్టెంబరు 6వ తేదీన మదరాసు ప్రభుత్వం వీరికి "కూచిపూడి నాట్యకళానిధి" అనే బిరుదాన్నిచ్చింది. ఘంటా కంఠణాన్ని కూడా బహూకరించారు. శ్రీ శాస్త్రిగారి మరణం ఆంధ్ర దేశానికి తీరనిలోటు.

అయిదు జీడిపప్పు ఫ్యాక్టరీల మూత

వెంటనే తెరిపించడానికి కేరళ ప్రభుత్వ యత్నం

తిరువనంతపురం, జూలై 15

కిల్వన్‌లో అయిదు జీడిపప్పు ఫ్యాక్టరీలు అకస్మాత్తుగా మూతపడినందువల్ల ఏర్పడిన పరిస్థితిని గురించి చర్చించాలని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ కె. కె. విశ్వనాథన్ నేడు శాసనసభలో వాయిదా తీర్మానంప్రతిపాదించగోరారు.

కార్మిక శాఖామంత్రి శ్రీ టి. వి. థామస్ ఆపరిస్థితినిగురించి చర్చించేందుకు మిత్తం నేటిసాయంకాలమే ఒక సమావేశం ఏర్పాటు చేయుడిందని, ఫ్యాక్టరీలు వెంటనే తెరిపించడానికి ప్రయత్నిస్తామని చెప్పారు.

మంత్రి అందజేసిన సమాచారం పట్ల సంతృప్తి కలిగినందువల్ల తీర్మానం ప్రతిపాదించడానికి స్పీకర్ అనుమతించలేదు

మలబార్‌లో పరప్పనంగడిలో కొందరు బీడీ కార్మికుల ఇబ్బందులను ముస్లింలీగ్ సభ్యుడు శ్రీ కుట్టి ప్రభుత్వ దృష్టికి తెచ్చారు. కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వడానికి బీడీ ఫ్యాక్టరీ యజమాని నిరాకరించాడని తెలియజేశారు.

బీడీ కార్మికులకు న్యాయమైన జీతాలు ఇచ్చేట్లు ఖచ్చితంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం కార్మిక శాఖను ఆదేశించిందని కార్మిక శాఖా మంత్రి తెలియజేశారు. ఆవిషయం పరిశీలించవలసిందిగా తాము జిల్లాకలెక్టరుకూడా ఆదేశాలు పంపామన్నారు. యజమాని రేపటిలోపల అందుకు అంగీకరించకపోతే అతనిపై తగుచర్య తీసుకోబడుతుందని చెప్పారు.

రైల్వే ఆస్తుల రక్షణకు సిబ్బంది

లోక్ సభలో బిల్లు ఆమోదం

న్యూఢిల్లీ, జూలై 16

రైల్వే ఆస్తులను సంరక్షించడానికి ఉద్దేశించబడిన రైల్వే రక్షణ సిబ్బంది బిల్లును నేడు లోక్‌సభ కొద్దిపాటి సవరణలతో ఆమోదించింది. బిల్లుకు అనుకూలంగా 128 వోట్లూ, వ్యతిరేకంగా 88 వోట్లు పడ్డాయి. కొంతమంది వోటు చేయలేదు.

ఈ బిల్లును యింతకుముందే రాజ్యసభ ఆమోదించింది.

ఈ బిల్లును కమ్యూనిస్టు నాయకుడు శ్రీ డాంగే తీవ్రంగా వ్యతిరేకించారు; వారంటు లేకుండా సోదాచేయడానికి అరెస్టులు చేయడానికి ఈ బిల్లు రైల్వేలోని కొంతమంది ఉద్యోగులకు అధికారాలను యిస్తున్నదనీ, దీనివలన అమాయక ప్రజలను అధికారులు బాధించడానికి వీలుపడుతుందనిఆయన వాదించారు.

బిల్లుపై వోటింగు తీసుకోవాలనీ శ్రీ డాంగే పట్టుపట్టగా వోటింగ్ తీసుకొన్నారు.

తమకు 40 వేల మణుగుల ఆహార ధాన్యాలు సప్లయి చేయాలని హిమాచల ప్రదేశ్ ప్రభుత్వం కేంద్రాన్ని అడిగింది.

బర్తరఫ్

(1 వ పేజీ తరువాయి)

లకు జమాబందీ తేదీలు ఈనెలతో ముగిశాయి. విజయవాడ, కొండపల్లి ఫిర్కాలకు 21వ తేదీతో పూర్తి అవుతాయి. ఈ రెండు ఫిర్కాలలో కూడా జమాబందీలకు గ్రామోద్యోగులు హాజరు కాకుండా ఉండడానికి నిశ్చయించుకున్నారు.

తిరుపూరు తాలూకాలో కూడా జమాబందీలు బంద్

తిరుపూరు తాలూకా జమాబందీ ఈనెల 4 నుండి ప్రారంభమైంది. గ్రామోద్యోగు లెవరూ హాజరు కాకపోవడం వలన జమాబందీలన్నీ బంద్ అయ్యాయి. విజయవాడ తాలూకా అధికారులు ఖాజీ మెహెలు యివ్వడం మొదలు పెట్టిన తరువాత దానిని అనుసరించి తిరుపూరు తాలూకాలో కూడ రెండు రోజులుగా ఖాజీ మెహెలు గ్రామాధికారులకు అందజేస్తున్నారు. గ్రామోద్యోగులు విజయవాడ తాలూకా గ్రామోద్యోగుల బలానే ప్రాథమిక సంజాయిషీలు ఇస్తున్నారు.

నిలిచిపోతున్న ప్రభుత్వ కార్యకలాపాలు

జమాబందీలు బంద్ కావడంతో గ్రామాలలో ప్రభుత్వానికి సంబంధించిన కార్యకలాపాలన్నీ స్తంభించుతున్నాయి. ప్రజలకు సంబంధించిన రుణాలు, సర్టిఫికేట్లు, భూపరిరక్షణలు, మొదలైన కార్యకలాపాలు మినహా ప్రభుత్వానికి సంపదలసిన ఏలెక్కలను గ్రామాధికారులుసంపడం లేదు. జమాబందీలు నిలిచిపోవడంతో శిస్తుబకాయిల వసూళ్ల కార్యక్రమం కూడా నిలిచిపోయింది. ఈ ఫసలీ సెటిల్‌మెంటు పూర్తికానిదే శిస్తులు ఎంతవరకు వసూలు అయినవో, బకాయిలు ఎంత పడ్డాయోకూడ తేలని పరిస్థితి ఏర్పడింది.

జూలై 1 నుండి సాగుబడిలెక్కలు వ్రాయవలసి ఉంది. కాని ఈ గ్రామాలన్నింటిలో ఆ లెక్కలేవీ తయారు కావడంలేదు. ఈవిధంగా గ్రామాల స్థాయిలో ప్రభుత్వ కార్యకలాపాలన్నీ స్తంభించిపోతున్నాయి.

[రాష్ట్రసంఘ కార్యవర్గ తీర్మానం 8వ పేజీలో]

కలకత్తా ఓడరేవులో 5000 కార్మికుల సమ్మె

కలకత్తా, జూలై 16

ఈ వేళ మధ్యాహ్నంనుండి 5000 మంది ఓడ రేవుకార్మికులు సమ్మె చేయడంతో కలకత్తారేవులో పనంతా ఆరు గంటలపాటు బంద్ అయింది.

అఖిల భారత ఓడరేవు కార్మికుల సమాఖ్య కలకత్తా కమిటీ పిలుపుపై సమ్మె జరిగింది.

ఇన్‌ఫ్లుయంజా మరొక తెర వచ్చే ప్రమాదం

కౌలాలంపూర్, జూలై 16

ఆసియా దేశాల్లో ఇన్‌ఫ్లుయంజా జ్వరం త్వరలోనే మరొక తెర రాగల ప్రమాదం వున్నదనీ, ఇది ఇదివరకటికంటె కన్నా ముమ్మరంగా వుండగలదనీ మలయా ఆరోగ్యశాఖవారు ఒక ప్రకటనలో చెప్పారు. 1890-1918 లో వచ్చిన ఇన్‌ఫ్లుయంజా మూడు తెరలుగా వచ్చిందని వారు పేర్కొన్నారు.

హోచిమిన్ భారత సందర్శన

1958 వసంతంలో

న్యూఢిల్లీ, జూలై 16

1958 వసంతంలో వియత్నాం రిపబ్లిక్ అధ్యక్షుడు హోచిమిన్ భారత దేశాన్ని సందర్శించుతారని నేడు "వియత్నాం వాణి" రేడియో తెలియజేసినట్లు ఇక్కడకు వార్త చేరింది.

పశ్చిమ పాకిస్తాన్ కొత్త ముఖ్య మంత్రి

సర్దార్ అబ్దుర్రషీద్‌ఖాన్ నియామకం

లాహోర్, జూలై 16

రిపబ్లికన్ పార్టీకి నాయకుడుగా ఎన్నికైన సర్దార్ అబ్దుర్రషీద్‌ఖాన్‌ని పశ్చిమ పాకిస్తాన్ ముఖ్య మంత్రిగా గవర్నరు గుర్మానీ నియమించారు. డాక్టర్ ఖాన్‌సాహెబ్ రాజీనామాను అంగీకరించారు. కొత్త ముఖ్యమంత్రి ఒకటి, రెండు రోజుల్లో ఇతర మంత్రులను నియమిస్తారు.

ఈ ప్రభుత్వ హయాంలోనే తెలంగాణాలో మద్యనిషేధం

అబ్కారీపద్దుపై చర్చలో మంత్రి కళా వెంకటరావుగారి ప్రకటన

హైద్రాబాదు, జూలై 16

రాజ్యాంగ ఆదేశ సూత్రాల ననుసరించి తెలంగాణాలో కూడా ఒక నాటికి మద్యనిషేధాన్ని అమలుజరపవలసివుంటుందనీ. ఇది తనపదవీ కాలంలోనే జరగగలదనీ ఎక్సయిజు మంత్రి కళా వెంకటరావుగారు నేడు ఆంధ్ర శాసనసభలో ప్రకటించారు.

ఆయన ఎక్సయిజు పద్దుకింద 66 లక్షల 20 వేలకు చేసిన ప్రతిపాదనను సభవారు ఆమోదించారు. ఆ పద్దుకువచ్చిన కోత తీర్మానాలన్నింటినీ తిరస్కరించారు.

దొంగసారాపును అరికట్టడానికి ప్రభుత్వం గట్టిచర్యలు తైకొన్నదని పద్దును ప్రతిపాదిస్తూ శ్రీ వెంకటరావుగారు చెప్పారు. తెలంగాణాలో అబ్కారీ బకాయిలను వసూలు చేయడానికికూడా తగు చర్యలు తీసుకొంటున్నామన్నారు. ఇందుకోసం ప్రత్యేక సిబ్బందిని నియమించామన్నారు.

తెలంగాణాలో 8 కోట్ల 40 లక్షల రూపాయలు అబ్కారీపన్ను బాకీ పడింది. ఇందులో ఒక కోటిరూపాయలుతప్ప, తక్కిన దివనూలు అవుతుందన్నారు.

గీతపనివారికి ఉద్యోగకల్పనకోసం తీసుకొనబోయే చర్యలను వివరిస్తూ, ప్రభుత్వం 50 నీరా సహకార సంఘాలకు, తాటిబెల్లం సహకార సంఘాలకు లైసెన్సు లిచ్చిందన్నారు.

నీరానుంచి గ్లూకోజ్ పొడితయారు చేయడానికి ఉయ్యూరు పంచదార ఫ్యాక్టరీలో ప్రయోగాలు జరుగుతున్నాయన్నారు. ఈ ప్రయోగాలను శాసనసభ్యుడు శ్రీ ఎన్. వెంకటయ్యగారు జరుపుతున్నారన్నారు. ఇందుకు కావలసిన యంత్రాలను జర్మనీ నుంచి తెప్పించామన్నారు.

నేటి సాయంత్రం మంత్రివర్గం సమావేశమైనప్పుడు కల్లు అంగళ్ళను వేలంపాటే సమస్యపై ఒక నిర్ణయం తీసుకొనగల మన్నారు. ప్రతి జిల్లాలోనూ కనీసం ఒక సహకార సంఘానికి కల్లు ఇజారాను అప్పగించాలని ప్రభుత్వ సంకల్పమన్నారు.

పల్లమండు అమ్మకాన్ని 1959 మార్చి 31 నాటికి నిషేధిస్తామనీ, గంజాయి, భంగు పత్రి అమ్మకాన్ని 1961 మార్చి 31 నాటికి నిషేధిస్తామనీ చెప్పారు. ఆ తర్వాత వాటిని మందులకోసం మాత్రమే అమ్ముతారన్నారు.

ఇప్పటిచట్టాన్ని సవరించి ఆంధ్ర తెలంగాణాలలో ఒకేరకం ఎక్సయిజు సుంకాలుండేటట్లు చూస్తామన్నారు.

పద్దుకు సుమారు 20 కోత తీర్మానాలు వచ్చాయి. కోత తీర్మానాలపై శ్రీ గోపిడి గంగారెడ్డిగారు(సోషలిస్టు) మాట్లాడుతూ, అబ్కారీ శాఖలో అవినీతి అపారంగా వుందన్నారు. బకాయిలను వసూలు చేయడానికీ, అవినీతిని నిర్మూలించడానికీ, దొంగసారా రాపును అరికట్టడానికీ గట్టి చర్యలు తీసుకోవాలన్నారు.

కల్లు ఇజారాలనిచ్చి గీత పనివారి సహకార సంఘాలను ప్రోత్సహించాలని శ్రీ ఎన్. రామచంద్రారెడ్డిగారు (కాం) కోరారు. తెలంగాణాలో మద్యనిషేధాన్ని అమలుజరిపేముందు గీతపనివారికి పునరావాసం కల్పించాలన్నారు.

తెలంగాణాలో త్వరగా మద్యనిషేధాన్ని అమలు జరపాలని శ్రీ అహ్మద్ అలీఖాన్ (కాం) కోరారు

కమ్యూనిస్టు -పి. డి. ఎఫ్. బ్లాకు సభ్యుడు శ్రీ ధర్మభిక్షంగారు మాట్లాడుతూ నార్వే, రష్యా, అమెరికా లాంటి దేశాలు మద్యనిషేధాన్ని అమలు జరిపి విఫలమై కొనసు విరమించాయన్నారు.

మద్యనిషేధాన్ని పరిశీలించడం కోసం బీహారు, మధ్యప్రదేశ్, ఆంధ్ర రాష్ట్రాలు నియమించిన కమిటీలు మద్యనిషేధం పూర్తిగా విఫలమైన సంగతిని బయటపెట్టాయన్నారు.

ఈవిషయాన్ని రాజకుమారిఅమృత కౌర్ కూడా అంగీకరించారన్నారు. అందుకని ఆంధ్రలోకూడా మద్యనిషేధాన్ని రద్దుచేసి తద్వారా వచ్చే ఆదాయంతో బడ్జెటు లోటును పూడ్చాలని ఆయన సలహా ఇచ్చారు.

తెలంగాణాలో త్వరగా మద్యనిషేధాన్ని అమలుజరపాలని శ్రీమతి కనకరత్నమ్మగారు (కాం) కోరారు. మద్యనిషేధాన్ని గట్టిగా అమలు జరపాలని డాక్టర్ ఎ. బి. నాగేశ్వరరావుగారు కోరారు.

వృత్తిపడిపోయిన గీతకార్మికులకు వేరువృత్తి చూపించాలని శ్రీ చేబ్రోలు కేశవరెడ్డిగారు (కాం) కోరారు. తెలంగాణాలోకూడా మద్యనిషేధాన్ని అమలుజరపాలని శ్రీ జి. వెంకటస్వామిగారు (కాం) అన్నారు.

చర్చకు కళా వెంకటరావుగారు సమాధానం ఇస్తూ, కాంగ్రెసు అధికారంలో వున్నంతకాలం ఆంధ్రలో మద్యనిషేధాన్ని రద్దుచేయడంఅంటూ వుండబోదన్నారు. తెలంగాణాలో కూడా తనహయాములోనే మద్యనిషేధాన్ని అమలు జరుపుతామని చెప్పారు. రాజ్యాంగం మద్యనిషేధాన్ని విధిస్తోందని, రాజ్యాంగానికి బద్ధుడైన ప్రతి పభ్యుడు మద్యనిషేధాన్ని బలపరచాలనీఆయన అన్నారు.

విదేశాలలో మద్యనిషేధం విఫలమైందన్న వాదనను ప్రస్తావించి భారతీయ సంప్రదాయాలకు విదేశీ సంప్రదాయాలకూ చాలాభేదంవుందన్నారు. భారతదేశంలో మద్యనిషేధం విజయవంతం కాలదన్న నమ్మకం లేనట్లున్నదన్నారు.

సంపదపన్ను బిల్లుపై లోక్ సభలో చర్చ

పన్నునుండి నగకట్టును మినహాయించ బోమని ఆర్థికమంత్రి స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జూలై 16

కేంద్ర ప్రభుత్వం విధించ దలచిన సంపదపన్నుండి నగకట్టును మినహాయించ దలచలేదని ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు లోక్ సభలో స్పష్టం చేశారు.

కొందరు ఇండ్లలోవుండే నగకట్టు కొన్ని లక్షల, కోట్ల రూపాయల విలువకూడా వుంటుందనీ, అందువలన దానిని సంపదగానే పరిగణించ దలచామని చెప్పారు:

శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు సంపదపన్ను బిల్లును నిఘాసుల సంఘానికి పంపించాలని లోక్‌సభలో ప్రతిపాదనచేస్తూ ఆగస్టు 12వ తేదీకల్లా నివేదికను సమర్పించ వలసివుంటుందన్నారు. బిల్లులో చేయవలసిన కొన్ని మార్పులను గురించి ప్రభుత్వం నిఘాసుల సంఘానికి సూచించగలదన్నారు.

భారతదేశంలో ఆస్తులు వుండి భారతదేశంలో కాపురముండని విదేశీయుల విషయంలో కొన్ని సౌకర్యాలను కలిగించవలసి వుంటుందేమో ఆలోచించాలని ఆయన అన్నారు.

ఆర్థికమంత్రి ప్రతిపాదనపై శ్రీ వి. పి. నాయర్ (కమ్యూనిస్టు-కేరళ) మాట్లాడుతూ వ్యక్తుల సంపదను విలువ కట్టడానికి, సంపద పన్నును వసూలు చేయడానికీ న్యాయశాఖలో నుండి కొత్త ఉద్యోగులను రిక్రూట్ చేయడం అవసరమని సూచించారు.

ప్రభుత్వానికి తెలియకుండా సంపదను దాచిపెట్టేవారిపైనా, పన్నును ఎగవేసే విదేశ కంపెనీలపైనా తీవ్రమైన చర్యలను తీసుకోవాలని కోరారు.

శ్రీ యస్. సి. బరూచా (ప్ర. సో. బొంబాయి) సంపద విలువను కట్టడానికి వేరొక పద్ధతిని కనిపెట్టాలన్నారు.

శ్రీ బి. పోకర్ (ముస్లింలీగు - కేరళ) సంపద పన్ను విధించడంవలన సంపాదించాలనే ఉత్సాహం చచ్చిపోతుందని విమర్శించారు.

శ్రీ యస్. యస్. దాస్ (కాంగ్రెసు - బీహార్) కొంతకాలం జరిగిన తరువాత పన్నులరేట్లను హెచ్చించాలన్నారు.

శ్రీ మహమ్మద్ ఇమామ్ (ప్ర.సో. మైసూరు) ఈ పన్నువలన వచ్చే ఆదాయాన్ని జాగ్రత్తగానూ, వివేకవంతంగానూ ఖర్చుపెట్టాలన్నారు.

శ్రీ సాధనగుప్త (కమ్యూనిస్టు - బెంగాల్) బాగా సంపద మూలుగుతున్నవారి విషయంలో దానినంతటినీ స్వాధీనం చేసుకోవాలన్నారు.

శ్రీ పి. వి. జి. రాజు (సోషలిస్టు-ఆంధ్ర) కేరళ ప్రభుత్వం చేస్తున్నట్లు ఇతర రాష్ట్రాలుకూడా వ్యవసాయ ఆదాయాలపై లెవీ విధించాలని కేంద్ర ప్రభుత్వం గట్టివొత్తిడి తీసుకురావాలని సూచించారు,

శ్రీమతి రేణుకారే (కాంగ్రెసు-బెంగాల్) పన్నులను ఎగవేయడమే అలవాటుగావున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

వ్యవసాయ దార్లకు ట్రాక్టర్ల సరఫరా

ఆంధ్రశాసనసభలో ప్రశ్నలు

హైద్రాబాద్, జూలై 16

ప్రభుత్వం 1956-57 లో వ్యవసాయదార్లకు 41 ట్రాక్టర్లను అరువు కాలు పద్ధతిమీద సరఫరా చేసిందని వ్యవసాయ మంత్రి తిమ్మారెడ్డిగారు నేడు ఆంధ్ర శాసనసభ ప్రశ్నసమయంలో చెప్పారు.

వ్యవసాయ పనులకు మాత్రమే ఉపయోగించే ట్రాక్టర్లకు పన్నులేదనీ మిగతాపనుల కుపయోగించే వాటికి మాత్రం పన్ను వుందని ఆయన చెప్పారు.

ఇంకా 30 మంది వ్యవసాయదార్లు ట్రాక్టర్లకోసం పెట్టుకొన్న దరఖాస్తులు ప్రభుత్వ పరిశీలనలో వున్నాయన్నారు.

పంపుసెట్ల సరఫరా

ఆంధ్రప్రాంతంలో 1956-57 సంవత్సరంలో వ్యవసాయదార్లకు అరువు కిచులు పద్ధతిమీద 122 ఆయిలింజను పంపుసెట్లను, 97 ఎలక్ట్రిక్ మోటారు పంపుసెట్లను తెలంగాణాప్రాంతంలో తక్కావీరుణంకింద 89 ఆయిలింజను పంపుసెట్లను సరఫరా చేశామన్నారు.

ఈ పంపుసెట్లను సరఫరా చేయడంకోసం 1955 - 56 లో కేంద్రం ఆంధ్రరాష్ట్రానికి 15 లక్షల రుణాన్ని మంజూరు చేసిందన్నారు.

ఈ పంపుసెట్లవల్ల ఆంధ్రలో 1,461 ఎకరాలు తెలంగాణాలో 505 ఎకరాలు తరి సేద్యం కిందకి వచ్చాయన్నారు.

పరపతి సౌకర్యాలు

వ్యవసాయదారులకు పరపతి సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వం అన్నిచర్యలూ తైకొన్నదని సహకార మంత్రి శ్రీ మొహిదీ నవాజ్ జంగ్ చెప్పారు.

ఇందుకోసం పెద్ద పెద్ద వ్యవసాయ రుణసంఘాలను, గ్రామీణ పరపతి సంఘాలను నెలకొల్పామన్నారు. వీటివల్ల వ్యవసాయదార్లు వడ్డీ వ్యాపారులబారిని పడకుండా వుండగలుగుతారన్నారు.

సైప్రస్‌పై లేబరుపార్టీ తీర్మానం ఓటమి

లండన్, జూలై 16

సైప్రస్ విషయంలో బ్రిటిష్ప్రభుత్వము అనుసరిస్తున్న విధానాలను ఖండిస్తూ లేబరుపార్టీ ప్రతిపాదించిన తీర్మానం కామన్సుసభలో ఓడిపోయింది. దీనికి అనుకూలంగా 260, వ్యతిరేకంగా 326 ఓట్లు వచ్చాయి.

ప్రభుత్వ నిర్వహణ పద్ధుపై చర్చ

హైద్రాబాద్ జూలై 16

రాష్ట్రమంత్రులు ప్రభుత్వ నిర్వహణ పద్ధుపై ఆంధ్రప్రదేశ్ శాసన సభలో ప్రసంగిస్తూ ప్రతిపక్ష ఉపనాయకుడు శ్రీ రావివారాయణరెడ్డిగారిలా అన్నారు. కాంగ్రెసు తన ధ్యేయంగా పెట్టుకొన్న సోషలిస్టు తరహా సమాజాన్ని సాధించాలంటే ప్రభుత్వం తన విధానాన్ని మార్చుకోవలసివుంటుందన్నారు (ఈచర్చలో తొలిభాగాన్ని నిన్న నేఇచ్చాము)

మద్య నిషేధాన్ని రద్దుచేయాలని ఆయన కూడా సూచించారు. మద్యనిషేధం నిష్ఫలమైనట్లు రుజువైంది. ఇరవై ఏళ్ళనాడు ప్రారంభించినప్పటికీ నేటికీ మద్యనిషేధం సక్రమంగా అమలుజరగడం లేదు అని ఆయన అన్నారు. (మొట్టమొదట 1937 లో మద్రాసులో రాజాజీ ప్రభుత్వంఏర్పడగానే మద్యనిషేధాన్ని అమలుజరిపారు—సం)

పరిశ్రమలను జాతీయం చేయాలనీ, వ్యవసాయాదాయంపై పన్ను విధించాలనీ ఆయన సూచించారు. అలాగే వ్యవసాయ ఆస్తిపైన కూడా పన్ను విధించాలన్నారు. దీనివల్ల ప్రభుత్వఆదాయం చక్కబడుతుందన్నారు.

సిగరెట్ల ఫ్యాక్టరీవల్ల అపారలాభాలు వస్తున్నాయనీ హైద్రాబాదులో ప్రయివేటు కంపెనీ తయారు చేస్తున్న చార్మినార్ సిగరెట్లను మధ్యప్రాచ్యం, ఫ్రాన్సు, అమెరికాలకు ఎగుమతిచేస్తున్నారనీ చెప్పారు. ఆంధ్రదేశంలో పొగాకు అపారంగా పండుతుంది. కాని పొగాకు పరిశ్రమమీద లాభాలుమాత్రం ప్రెయివేటు కంపెనీలకు పోతున్నాయి అన్నారు. అందుకని ప్రభుత్వం స్వయంగా పొగాకు పరిశ్రమను నెలకొల్పే విషయాన్ని ఆలోచించాలన్నారు.

మంత్రులు భూసంస్కరణలచట్టం తెస్తామని వాగ్దానం చేశారు కాని దాన్నింతవరకు తేలేదని ఆయన విమర్శించారు.

ఎస్. జి. పోలకు, ఉపాధ్యాయులకు చిన్న జీతాలుగల ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు పెంచాలని ఆయన కోరారు.

అంతకుముందు శ్రీ గోపాలరావు ఎక్బోటే (కాం) మాట్లాడుతూ సాధ్యమైనంత వరకు మున్సిపాలిటీలను రద్దుచేసే అలవాటును విసర్జించాలన్నారు. దేన్నయినా తప్పని సరిగా రద్దుచేయవలసివస్తే ఎక్కువ జాప్యం లేకుండానే కొత్త ఎన్నికలు జరిపించాలనీ లేనిపక్షంలో ప్రజాస్వామ్యానికే విఘాతం కలుగుతుందనీ అన్నారు.



సంపాదకవర్గం: మల్లవరపు చంద్రశేఖరరావు (అధ్యక్షులు), కాట్రగడ్డ రాజగోపాలరావు, పేటూరి జలజాక్షమూర్తి. ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు. స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ -2